# జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు



2లో




వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 19, మార్చి 2026 | 16 పేజీలు


# కాళేశ్వరం లాడ్జీలో 'గలీజ్' దందా..?



- ఓయో తరహాలో విచ్చలవిడి బుకింగ్‌లు..
- మహారాష్ట్ర, మంచిర్యాల జంటలే టార్గెట్...
- చర్యలకు భక్తులు, స్థానిక ప్రజల డిమాండ్..

పోలీసుల ఆకస్మిక సోదాలు...!

**మహదేవపూర్, మార్చి 18, ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కాళేశ్వరంలో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. కొన్ని ప్రైవేట్ లాడ్జీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అనైతిక పనులకు వేదికగా మారుతున్నాయి. ఓయో సంస్కృతిని పులుముకున్న కొన్ని లాడ్జీల యాజమాన్యాలు, కేవలం లాభాలే ధ్యేయంగా వయసుతో సంబంధం లేకుండా జంటలకు గదులు కేటాయిస్తూ అక్రమ వ్యాపారానికి తెరలేపాయి. లాడ్జీలపై ఖాకీల పంజా అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు సదరు లాడ్జీపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. దీనితో సోదాలు చేపట్టగా, అనైతిక కార్యకలాపాల్లో పాల్గొంటున్న పలువురు విటులు తప్పించుకున్నట్లు సమాచారం. పోలీసులు గతంలోనే ఈ లాడ్జీలపై కేసులు నమోదు చేసినా, యాజమాన్యాల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం.



2లో





## మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**రాష్ట్ర దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ రంజాన్ గిఫ్ట్‌లు అందచేసిన మంత్రి సురేఖ, కలెక్టర్ సత్య శారద**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా కిట్స్‌ను బుధవారం వరంగల్ ఎల్బీనగర్‌లోని క్రిస్టల్ గార్డెన్‌లో మంత్రి కొండా సురేఖ,వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత సోదరా భావం 2లో

**వరంగల్ సిటి ప్రభాతవార్త :** మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరం ఎల్బీనగర్‌లో మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరైయ్యారు.

## కడిపికొండలో తండ్రీ, కూతురు సజీవ దహనం..



2లో

**హన్మకొండ బ్యూరో: మార్చి 18.(ప్రభాత వార్త)** కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో జరిగిన తండ్రి కూతుళ్ళ సజీవ దహన ఘటన.. తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాదులో ఉండే రాజశ్రీ ప్రవీణ్ దంపతులు.. రెండు రోజుల క్రితమే కడిపికొండకు వచ్చినట్లు తెలిసింది. వీరికి ఇద్దరు సంతానం కాగా కూతురి అన్నప్రాసన కార్యక్రమం కోసం వచ్చినట్లు సమాచారం. మంగళవారం కార్యక్రమం పూర్తి అయిన తర్వాత.. ఏమైందో ఏమో కానీ తెల్లవారు జామున.. ఇంట్లో నుంచి మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపే రాజశేఖర్, కూతురు రాజశ్రీ మంటల్లో కాలిపోయారు.

# కాళేశ్వరం లాడ్జీలో 'గలీజ్' దందా..!?

-పోలీసుల ఆకస్మిక సోదాలు...!

-ఓయో తరహాలో విచ్చలవిడి బుకింగ్‌లు..

-మహారాష్ట్ర, మంచిర్యాల జంటలే టార్గెట్...

-చర్యలకు భక్తులు, స్థానిక ప్రజల డిమాండ్..

**మహదేవపూర్, మార్చి 18, ప్రభాతవార్త :**

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న కాళేశ్వరంలో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. కొన్ని ప్రైవేట్ లాడ్జీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అనైతిక పనులకు వేదికగా మారుతున్నాయి. ఓయో సంస్కృతిని పులుముకున్న కొన్ని లాడ్జీల యాజమాన్యాలు, కేవలం లాభాలే ధ్యేయంగా వయసుతో సంబంధం లేకుండా జంటలకు గదులు కేటాయిస్తూ అక్రమ వ్యాపారానికి తెరలేపాయి. లాడ్జీలపై ఖాకీల పంజా అందుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో పోలీసులు సదరు లాడ్జీపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. దీనితో సోదాలు చేపట్టగా, అనైతిక కార్యకలాపాల్లో పాల్గొంటున్న పలువురు విటులు తప్పించుకున్నట్లు సమాచారం. పోలీసులు గతంలోనే ఈ లాడ్జీలపై కేసులు నమోదు చేసినా, యాజమాన్యాల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం. అడ్డూ అదుపు లేని బుకింగ్‌లు మంచిర్యాల, మహారాష్ట్ర సరిహద్దులకు దగ్గరగా ఉండటంతో, పొరుగు రాష్ట్రం నుండి వచ్చే జంటల సంఖ్య ఇక్కడ ఎక్కువగా ఉంటుంది. ఆధార్ కార్డులు, సరైన గుర్తింపు పత్రాలు లేకుండానే గదులు కేటాయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా మైనర్లు, యువతకు కూడా గంటల ప్రాతిపదికన గదులిస్తూ లాడ్జీలు భారీగా వసూలు చేస్తున్నాయి. కొన్ని చోట్ల



వ్యభిచారం వంటి పాడు పనులకు లాడ్జీలు అడ్డాగా మారాయని పలువురు గుర్తించారు. నిత్యం జంటల రాకపోకలు, అనుమానస్పద వ్యక్తుల సంచారంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాళేశ్వర క్షేత్రం అధ్యాత్మిక వాతావరణమైన నివాస ప్రాంతాల మధ్య ఉన్న ఓ లాడ్జీ ఇలాంటి 'గలీజ్' దందా నడపడం వల్ల సమాజంపై చెడు ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న లాడ్జీనీ వెంటనే సీజ్ చేసి, యాజమాన్యంపై కఠినమైన పీడీ యాక్ట్ వంటి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాళేశ్వరం వాసులు, భక్తులు పోలీసులను కోరుతున్నారు. నిబంధనలు అతిక్రమించే లాడ్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సంబంధిత పోలీసులు స్పష్టం చేశారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచామని, తదుపరి చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.



# మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర దేవాదాయ,అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

రంజాన్ గిఫ్ట్ లు అందచేసిన మంత్రి సురేఖ, కలెక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి మార్చి18 ప్రభాతవార్త :**

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరిం చుకుని వరంగల్ నగరం ఎల్బీనగర్ లో మైనార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కు కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు,కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరైయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా కిట్స్ ను బుదవారం వరంగల్ ఎల్బీనగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో మంత్రి కొండా సురేఖ,వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి పంపిణీ చేశారు.అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత సోదరా భావం మరింత బలపడేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.పండుగల సందర్భంగా అవసరమైన సహాయాన్ని అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి కొండా సురే ఖరంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలు అని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఎల్బీనగర్ లోని ఏ వన్ క్లాసిక్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో కలెక్టర్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అనంతరంముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆర్డీవో సుమ,ప్రజా ప్రతినిధులు,ముస్లిం మత పెద్దలు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడిపికొండలో తండ్రీ, కూతురు సజీవ దహనం

అల్లుడే కారణమా..

**హన్మకొండ బ్యూరో: మార్చి 18.(ప్రభాత వార్త)**

కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో జరిగిన తండ్రి కూతుళ్ళ సజీవ దహన ఘటన.. తీవ్ర విషాదాన్ని నింపింది. హైదరాబాదులో ఉండే రాజశ్రీ ప్రవీణ్ దంపతులు.. రెండు రోజుల క్రితమే కడిపికొండకు వచ్చినట్లు తెలిసింది. వీరికి ఇద్దరు సంతానం కాగా కూతురి అన్నప్రాసన కార్యక్రమం కోసం వచ్చినట్లు సమాచారం. మంగళవారం కార్యక్రమం పూర్తి అయిన తర్వాత.. ఏమైందో ఏమో కానీ తెల్లవారు జామున.. ఇంట్లో నుంచి మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు వచ్చేలోపే రాజశేఖర్, కూతురు రాజశ్రీ మంటల్లో కాలిపోయారు.

**అల్లుడే కారణమా..! :**

కుటుంబ కలహాల నేపథ్యంలో అల్లుడే ఈ దారుణా నికి ఒడిగట్టి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సుత్తి తో మామను, భార్యను హత్య చేసిన అనంతరం, దానిని అగ్నిప్రమాదంగా చిత్రీకరిం చేందుకు నిందితుడు పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు తెలుస్తోంది. సీఐ కిషన్ ఆధ్వర్యంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. క్లూస్ టీం సభ్యులు సంఘటనా స్థలంలో కీలక ఆధారాలను సేకరించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి జయంతి వేడుకలు

-కాటారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ

**కాటారం, మార్చి 18, ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే, 'మంథని టైగర్'గా సుపరిచితులైన స్వర్గీయ చంద్రుపట్ల రామ్‌రెడ్డి జయంతి వేడుకలను కాటారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా, కాటారం ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలోని రోగులకు మరియు ఆసుపత్రి సిబ్బందికి పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ..చంద్రుపట్ల రామ్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్, జిల్లా నాయకులు బొమ్మన భాస్కర్ రెడ్డి, డాక్టర్ మహ్మద్ రఫీ, మండల ప్రధాన కార్యదర్శులు ఆత్మకూరి స్వామి యాదవ్, మంత్రి సునీల్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటారంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

-పాల ఉత్పత్తి తగ్గకుండా జాగ్రత్త వహించాలి..

-పశు వైద్యాధికారులు డాక్టర్‌లు జి.రమేష్, డాక్టర్ ధీరజ్,

**కాటారం, మార్చి 18, ప్రభాతవార్త**

కాటారం మండల కేంద్రంలో బుధవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులకు టీకాలు వేసి, పశుపోషకులకు వ్యాధి పట్ల అవగాహన కల్పించారు.కార్యక్రమంలో భాగంగా కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, వార్డు సభ్యులు కొండపర్తి జ్యోతి రవిలు పాల్గొన్నారు. వీరు స్వయంగా రైతులకు సమాచారం అందించి, పశువులను టీకాల కోసం తరలించడంలో చొరవ చూపారు. రైతులు తమ పశువులను త్వరగా విడవకుండా ఉంచి, టీకాలు వేయించుకునేలా సహకరించారు. ప్రతి పశుపోషకుడు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు. పశువైద్యాధికారులు టీకాల దస్త్రాలను పరిశీలించి, గాలికుంటు వ్యాధి వల్ల కలిగే తీవ్ర నష్టాలను రైతులకు వివరించారు. వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి 50% నుండి 80% వరకు తగ్గిపోతుందన్నారు. నోరు, నాలుక, పెదవులపై పుండ్లు రావడం వల్ల పశువులు మేత మేయలేవని, కాళ్లలో పుండ్లు పాదాల్లో పుండ్లు రావడం వల్ల పశువులు నడవలేక కుంటుతాయన్నారు. చిన్న దూడలకు ఈ వ్యాధి సోకితే గుండె సంబంధిత సమస్యలతో అకస్మాత్తుగా మరణించే ప్రమాదం ఉందన్నారు. పాలు తగ్గడం మరియు చికిత్స ఖర్చుల వల్ల రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. ఈ సందర్భంగా మొత్తం 110 గేదెలకు, 10 గోజాతి పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ జి.రమేష్, డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానా బేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టుకు మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు

**ప్రభాతవార్త సుబేదారి:**

బుధవారం రోజు అదాలత్ జంక్షన్ లోని జిల్లా కోర్టుకుకు మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు వచ్చినట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే బాంబు స్క్వాడ్‌తో సంఘటన స్థలానికి చేరుకుని కోర్టు ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీలు సుబేదారి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. బాంబు డిటెక్షన్ పరికరా లతో కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా పరిశీలిస్తున్నారు .ప్రజలు ఎలాంటి ఆందో ళన చెందాల్సి న అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని పోలీసులు తెలిపారు. అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కోర్టు పరిసర ప్రాంతాలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసి పోలీసులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

# విద్యార్థులతో కలసి ముందస్తు ఉగాది సంబురాలు

**చిన్నగూడూరు,మార్చి18,ప్రభాతవార్తం**

ఉగాది పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి సంవత్స రం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పర్వదినాన్ని తెలుగు ప్రజలు ఆనందంగా జరుపుకుంటారు. మండలంలోని జయ్యారం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ముందస్తు ఉగాది సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సా హంతో వేడుకలు పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించడంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఉగాది పచ్చడి ప్రత్యేకతను వివరించి అందరికి పచ్చడిని పంపిణీ చేశారు. ఈ పచ్చడిలోని ఆరు రుచులు మన జీవితంలోని సుఖదుఖాలను సూచిస్తాయని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు ఉగాది పండుగ ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేసి పాటలు, నృత్యాలతో అలరించారు. ఈ తరహా వేడుకలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు మన సంస్కృతిపై గౌరవాన్ని పెంచుతాయి.

## వీఎస్ఆర్ నగర్ పాఠశాలలో ముందస్తుగా ఉగాదిసంబరాలు

*బచ్చన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త :*
వివిఎస్ఆర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా పాఠశాలలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సంబరాలను పిల్లలు, గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్, ఎపిపిసి చైర్మన్‌లతో జరుపుకున్నారు. అందరు



కలిసి ఉగాది పచ్చడిని తయారు చేయటం విశేషం. ప్రధానోపాధ్యాయులు దాస్యం కృష్ణ మాట్లాడుతూ జీవితంలో కష్ట సుఖాలని సమానం గా స్వీకరించాలని, నూతన ఆశలకు సంకేతమే ఈ ఉగాది అని, ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం, కొత్త బట్టలు ఈ పండగకు ప్రత్యేకతలు అని తెలియజేసారు. ముఖ్య అతిది గా పాల్గొన్న గ్రామ సర్పంచ్ గొడుగు రేణుక కమలాకర్ మాట్లాడుతూ అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ సర్పంచ్‌గా భాద్యతలు తీసుకున్నాక జరుపుకునే తొలి పండుగ ఇదే అని, ఈ సంవత్సరం వివిఎస్ఆర్‌నగర్ గ్రామం అభివృద్ధి పథంలోకి అందరి సహకారంతో తీసికెళ్తామని, గ్రామం అంతా సుభిక్షంగా ఉండాలని, మీరు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలని అందరికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడుగు రేణుక, ఉపసర్పంచ్ సంతోష, ఎపిపిసి చైర్మన్ నైమ, అంగన్వాడీ టీచర్ హాజీరా, ఉపాధ్యాయులు రాజేందర్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*నర్మెట, మార్చి 18 ప్రభాతవార్త :*
కాలానుగుణంగా వచ్చే వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సిద్ధార్థరెడ్డి సుకన్య, జిల్లా పిఓ శ్రీహర్ష అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రగతి ప్రాణాలికలో భాగంగా బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య మేగాశిబిరంలో



ఆరు విభాగాలకు చెందిన డెంటల్, ఆర్థోపెడిక్, కంటి, జనరల్, పిల్లల వైద్యులు తదితరులు పాల్గొని నర్మెట, తరిగొప్పుల మండలాలకు చెందిన 273మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఆర్ఎం భాగ్య, పద్మావతి, ప్రవీణ్ కుమార్, అనిల్ కుమార్, శివ, ఏఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడి డ్రోన్ పరికరాలు,యంత్రాలకోసం దరఖాస్తుచేసుకోవాలి

*బచ్చన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త :*
మహళ రైతులు సబ్సిడీ డ్రోన్ పరికరము యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏపిఎం రవి తెలిపారు. మహిళ రైతులను ప్రోత్సహించుటకు, జీవనోపాధి కల్పించడంలో భాగంగా ప్రభుత్వం నుండి మండల సమాఖ్య ద్వారా మహిళా రైతులకు డ్రోన్ పరికరములు అందించుటకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిపాదనలు కోరారు. మహిళా సంఘం లోని సభ్యులు పదవ తరగతి చదువుకున్నవారిలో ఆసక్తి ఉన్నవారికి ఈ డ్రోన్ పరికరం అందించబడుతుందని, దీని విలువ రూ.9,76,500/, అందులో సబ్సిడీ రూ.4లక్షలు, లబ్ధిదారుని వాటా రూ.3లక్షలు, మండల సమాఖ్య ద్వారా ఋణం రూ.2,76,500/ ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు మీ గ్రామంలోని గ్రామ సంఘంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.




## వ్యవసాయ బావిలో పడి మృతి

*గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త*
ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని హరిచంద్రు తండా శివారులో బుధవారం రాత్రి జరిగింది. తండాకు చెందిన ధారావత్ నార్య (52) అనే రైతు తమ పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి వ్యవసాయ బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు తండావాసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వంటగ్యాస్‌ను వాణిజ్యపరంగా వినియోగిస్తే చర్యలుతప్పవు

*తరిగొప్పుల, మార్చి 18 ప్రభాతవార్త :*
గృహ అవసరాలకోసం వాడే వంటగ్యాస్‌ను వ్యాపార పరంగా హోటల్‌లలో, స్టాల్‌లలో వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని జనగామ జిల్లా సివిల్ సప్లయ్ డిటి లచ్చునాయక్ అన్నారు. బుధవారం తరిగొప్పుల



మండలంలోని పలు హోటళ్లు, బేకరీలలో తనిఖీ నిర్వహించారు. వాణిజ్యపరంగా వాడే గ్యాస్‌కు బదులు గృహఅవసరాలలో వాడే గ్యాస్ సిలిండర్‌లు వాడుతున్నందున హోటల్స్ నిర్వాహకులపై ఆరుకేసులు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న గ్యాస్ సిలిండర్లను ఇండియన్ గ్యాస్ కొండాపూర్ ఏజెన్సీ వారికి స్వాధీన పరిచారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి ఆంధ్రయ్య, ఏఆర్ఐ శ్రీనివాస్, జిపిఓ కర్ణాకర్, వీఆర్ఏలు ఉన్నారు.

# హోటళ్లపై సివిల్‌సప్లయ్ ఆకస్మిక తనిఖీలు

### - నిబంధనలు అతిక్రమిస్తే జైలుశిక్ష తప్పదు

*బచ్చన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త :*
జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బచ్చన్నపేట మండలంలోని పలు హోటళ్లు, దాబాలపై సివిల్ సప్లయ్ అధికారులు బుధవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా గృహ వినియోగ సిలిండర్లను కమర్షియల్ అవసరాలకోసం వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు పలు సిలిండర్లను సీజ్ చేశారు. ఈసందర్భంగా జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం కమర్షియల్ సిలిండర్లను మాత్రమే హోటళ్లలోవాడాలని, సామాన్య ప్రజలకు అందాల్సిన రాయితీని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని స్పష్టంచేశారు. వ్యాపార సంస్థల్లో గృహ వినియోగ సిలిండర్ల వాడకంపై సివిల్ సప్లై అధికారులు చట్టపరమైన హెచ్చరికలు జారీచేశారు. గృహ వినియోగ సిలిండర్లను వ్యాపారాలకు వాడటం నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం నేరం అని, నేరం రుజువైతే కనిష్టంగా మూడునెలల నుండి గరిష్టంగా ఏడు ఏళ్ల వరకు జైలు శిక్షపడే అవకాశం ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి భారీస్థాయిలో జరిమానా విధించడమే కాకుండా, వారిపేరు మీద ఉన్న గ్యాస్ కనెక్షన్‌ను శాశ్వతంగా రద్దు చేస్తారన్నారు. తనిఖీల్లో మండల ఆర్ఐఓ వంశీకృష్ణ, జీపీఓ రామకృష్ణ, సిబ్బంది సంపత్, పూర్ణచందర్ పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్

*రఘునాథపల్లి, మార్చి 18 ప్రభాతవార్త :*
మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక ఏఎస్ఆర్ గార్డెన్లో



ఏర్పాటుచేసిన ఇఫ్తార్ కార్యక్రమానికి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ఇక్కడ జీవిస్తామన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాసంపల్లి లింగాజి, ఎండి బాష్మియా, నామాల బుచ్చయ్య, గోరిగ రవి, మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, కడారి రవి, పేర్ని రవి, ఎండి ఇబ్రహీం, తోటకూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*బచ్చన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త :*
బచ్చన్నపేట మండలంలోని నక్కవానిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయంపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, అధికారుల పాత్రలు పోషించి అందరినీ అలరించారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదూరి వెంకటేశ్ పేర్కొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు వివిధ బాధ్యతలను స్వీకరించి అద్భుతంగా తమ పాత్రలను పోషించారు. డీఈవోగా చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయురాలిగా మనుశ్రీ, ఉపాధ్యాయులుగా త్రివేణి, శ్రీవరుణ్, రాకేష్, అలాగే అంగన్వాడీ టీచర్లుగా నీహారిక, ధనుశ్రీ వ్యవహరించి మెప్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగమణి, సీఆర్పీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




**గ్రామ పంచాయతీ కార్యాలయము నర్మెట్ట, మం॥నర్మెట్ట. జిల్లా॥ జనగామ.**
**( అంగడి వేలము-సీల్డు-కం-బహిరంగ వేలము ప్రకటన )**

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! నర్మెట్ట గ్రామ పంచాయతీచే ప్రతి బుధవారం నిర్వహించబడు అంగడి వేలము 2026-2027 సం.నకు పశువుల, రహదారి, తైబజారు వేలము తేది. 23-03-2026 సోమవారం రోజున ఉ.11-00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయము ఆవరణలో మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ) గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచే సీల్డు టెండర్లు కం బహిరంగ వేలము నిర్వహించబడును. కావున వేలములో పాల్గొను ఆసక్తిగలవారు ఈ క్రింది విధంగా డిపాజిట్ ఏదేని జాతీయ బ్యాంకులలో డి.డి.తీసి తేది.22-03-2026 ఆదివారము రోజున సాయంత్రం 5-00 గం.ల వరకు షెడ్యూలు పొందగలరు. వేలము అఫ్‌సెట్ ధర ప్రకారం రానిచో సీల్డు టెండర్లలోని అధిక ధర నుండి బహిరంగ వేలము వెయ్యబడును. వేలముల ఆమోదించుట లేదా నిరాకరించు అధికారం గ్రామ పంచాయతీకి కలదు. మిగిలిన వివరములకు కార్యాలయ పని వేళలలో సంప్రదించగలరు.

| క్రమ.సంఖ్య | వివరములు | డిపాజిట్ | షెడ్యూల్ ధర |
|---|---|---|---|
| 1. | పశువుల రహదారి | రూ.80,000 - 00 | 500 - 00 |
| 2. | తై బజార్ | రూ.30,000 - 00 | 300 - 00 |

సం/- కందకట్ల శ్రీధర్
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ నర్మెట్ట
సెల్ : 9951517364

సం/- వెంకట మల్లికార్జున్
ఎంపిఓ
సెల్ : 9705544880

గోపగోని శ్రీధర్‌గౌడ్
సర్పంచ్
గ్రామ పంచాయతీ నర్మెట్ట.
సెల్ : 9390773747




# కాళేశ్వర ఆలయంలో పురాతన విగ్రహాలు

-మ్యూజియం ఏర్పాటుకు సన్నాహాలు..!

-పురావస్తు శాఖ అధికారుల పరిశీలన..

-విగ్రహాలన్నింటినీ ఒకే చోట భద్రపరిచేందుకు నిర్ణయం

మహదేవపూర్, మార్చి 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో బుధవారం పురాతన విగ్రహాల సందడి నెలకొంది. ఆలయ ప్రాంగణంతో పాటు గ్రామంలో చెల్లాచెదురుగా ఉన్న చారిత్రక ప్రాధాన్యత కలిగిన విగ్రహాలను అధికారుల బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్‌తో కలిసి పురావస్తు శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మాధవి, డిప్యూటీ సూపరింటెండెంట్ కోటయ్య ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పురాతన శిల్పాలను, విగ్రహాలను వారు పరిశీలించి, వాటి చారిత్రక నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. క్షేత్ర పరిధిలో ఉన్న విగ్రహాలన్నింటినీ సేకరించి, వాటిని శుభ్రపరిచి, భక్తులు సందర్శించే విధంగా ఆలయ ఆవరణలోనే ఒక ప్రత్యేక చోట భద్రపరచాలని నిర్ణయించారు. వీటి వల్ల మన పూర్వీకుల శిల్పకళా సంపద రక్షి ంచబడటమే కాకుండా, కాళేశ్వరం వచ్చే భక్తులకు ఈ పురాతన విగ్రహాల వైశిష్టం తెలిసే అవకాశం ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, స్థానిక పురావస్తు నిపుణులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యమే చిన్నారి సంక్షేమం

-రేగులగూడెం సర్పంచ్ పాగె ఆమని-సురేష్

-దేవరాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా దుస్తుల పంపిణీ

-అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాంల అందజేత

కాటారం, మార్చి 18, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99వ ప్రణాళికలో భాగంగా, బుధవారం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దేవరంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మాదేపూర్ సీడీపీఓ రాధికా రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ పాగె ఆమని-సురేష్, ఉప సర్పంచ్ పాలారపు వెంకటస్వామి కలిసి రేగులగూడెం పంచాయతీ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లకు చెందిన చిన్నారులకు కొత్త దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అంగన్‌వాడీ పిల్లల ఆరోగ్యం, విద్యపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని, అందులో భాగంగానే ఈ దుస్తుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. చిన్నారులు కొత్త దుస్తులు ధరించి ఉత్సాహంగా కనిపించడంతో అంగన్‌వాడీ కేంద్రంలో కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ వీణ, వార్డు సభ్యులు అన్నవేన ప్రదీప్, పాలారపు సంఘవి, అంగన్‌వాడీ టీచర్లు లక్కాకుల కమలాదేవి, అన్నపూర్ణ, ప్రమీల, దివ్య, రోజా, హెల్పర్ రజితతో పాటు చిన్నారుల తల్లులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ స్థాయి నుంచే పిల్లల విద్యాబుద్ధి పెంపొందేలా కృషి

-చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి

కాటారం, మార్చి 18, ప్రభాతవార్త

అంగన్‌వాడీ స్థాయి నుంచే పిల్లల్లో క్రమశిక్షణ, విద్యాబుద్ధి పెంపొందించడం కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక నాయకత్వ లక్ష్యమని చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం చిదినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు స్కూల్ యూనిఫామ్స్ పంపిణీని నిర్వహించారు. కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు. పిల్లలు యూనిఫామ్స్ ధరించడం వల్ల చిన్నారుల్లో సమానత్వ భావం, బాధ్యతా గుర్తింపు పెరుగుతాయని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యం, గ్రామస్థులు వెంకన్న, బక్కయ్య, సత్యం, రాకేష్, అంగన్‌వాడీ టీచర్ కళ్యాణీ, ఆయా దుర్గమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## నవోదయ ప్రవేశ పరీక్షలో ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

-6వ తరగతి సీటు సాధించిన జాటోత్ సంజన రాథోడ్

-వరుసగా 20 ఏళ్లుగా ఫలితాలు సాధించడం గర్వకారణం..

-హర్షం వ్యక్తం చేసిన పాఠశాల యాజమాన్యం



కాటారం, మార్చి 18, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని జాటోత్ సంజన రాథోడ్ జవహర్ నవోదయ విద్యాలయం ప్రవేశ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సంజన రాథోడ్ అత్యుత్తమ మార్కులు సాధించి, 6వ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే తమ లక్ష్యమని తెలిపారు. గత 20 ఏళ్లుగా ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతి ఏటా నవోదయ ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించడం ఈ ప్రాంతానికే గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేశారు. నవోదయ సీటు సాధించిన సంజన రాథోడ్‌కు పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా సన్మానం చేసింది. విద్యార్థినికి నాణ్యమైన శిక్షణ ఇచ్చి విజయంలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు బి.ఎ. రావు, సతీష్, రజితలను ఈ సందర్భంగా వారు అభినందించారు. విద్యార్థిని కుటుంబ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొని సంజన రాథోడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సర్వాయి పేటలో గ్రామ సభ

-చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు

-సర్వాయిపేటలో యూనిఫామ్‌ల పంపిణీ

పలిమెల, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని సర్వాయిపేట గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ లంగారి రాజు ఆధ్వర్యంలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న యూనిఫామ్‌లను అంగన్వాడి కేంద్రాల్లోని చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..చిన్నారుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, వీవో, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## శారధ చికిత్సకోసం మూడు లక్షల ఎల్ఓసీ అందజేత

-మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం

పలిమెల, మార్చి 18, ప్రభాతవార్త



పలిమెల మండలం బోడాయిగూడెం గ్రామానికి చెందిన కొవ్వూరి శారద అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి దృష్టికి వచ్చింది. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు, సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3,00,000ల విలువైన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను మంజూరు చేయించారు. ఈ సహాయాన్ని హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆసుపత్రి సహాయకులు బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా, తమ కుటుంబానికి ఆపద్బాంధవుడిగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబుకి కొవ్వూరి శారధ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలి

-గంగారం సర్పంచ్ బండం శోభారాణి-రాంరెడ్డి

కాటారం, మార్చి 18, ప్రభాతవార్త



మహిళలు కేవలం గృహిణులు గానే కాకుండా, తమ కాళ్ల మీద తాము నిలబడి ఆర్థికంగా ఎదుగుదల సాధించాలని గంగారం సర్పంచ్ బండం శోభారాణి- రాంరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక మోడల్ స్కూల్‌లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళా సాధికారత ఎంతో అవసరమని, ప్రతి మహిళా ఏదో ఒక నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కేంద్రాన్ని మహిళలు చక్కగా ఉపయోగించుకొని, కుట్టు పనిలో మెలకువలు నేర్చుకోవాలని కోరారు. తద్వారా సొంతంగా ఉపాధి పొందుతూ తమ కుటుంబాలకు ఆర్థికంగా చేదోడు వాదోడుగా నిలవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళా సంఘాలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామమని, భవిష్యత్తులో కూడా గ్రామంలోని మహిళల అభ్యున్నతి కోసం ఇలాంటి మరిన్ని శిక్షణలు అందించాలని ఆమె కోరారు. శిక్షణ పొందిన వారికి ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు మరియు ఇతర పథకాలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, పాఠశాల ఉపాధ్యాయులు, మహిళా సంఘాల ప్రతినిధులు, శిక్షకులు మరియు గ్రామానికి చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

# బాలాజీలో ముందస్తు ఉగాది రంజాన్ వేడుకలు

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త



బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర, బిట్స్ పాఠశాలల్లో మినీ ఉగాది వేడుకలు, రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్ రెడ్డి ట్రెజరర్ డాక్టర్ ఏ.వనజ మేడం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది పండగ రోజు నుండి కొత్త సంవత్సరం మొదలవుతుందని తెలుగువారు మొదటి పండుగ ఉగాది రోజున కొత్తగా పనులు ప్రారంభించుట పరిపాటి అన్నారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకమైనదని అన్నారు. సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను కష్ట సుఖాలను సంయమనంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ ముస్లింల పవిత్రమైన పండుగ అని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించినది రంజాన్ మాసంలోనే కనుక రంజాన్ పండుగను జరుపుకుంటారు. ముస్లింలు ఈ మాసం మొత్తం ఈ పండగలో ఉపవాసం ఉండి ఈద్‌ఉల్ ఫితర్ అని రంజాన్ పండుగ జరుపుకుంటారు. ఈ సందర్భంగా అందరికీ ఉగాది పండుగ, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. ముస్లిం విద్యార్థులందరికీ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో బాలాజీ విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త



లక్నపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్, (సీబీఎస్ఈ) విద్యార్థులు 2026-27 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాల కొరకు నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసిన ప్రవేశ పరీక్ష ఫలితాలలో 10 సీట్లను సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఆరవ తరగతి ప్రవేశానికి విద్యార్థులు శ్రేయాస్, విశ్వజిత్, యువన్, సాత్విక్, ఆరుషి, విజయ్ ,కార్తిక, అజిత్, తరీన, సాక్షిత రామ్ అర్హత సాధించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ .రాజేంద్ర ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్య మన భవిష్యత్తుకు చక్కని పునాది లాంటిదని, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతుందని, ముందు ముందు ఇంకెన్నో విజయాలు పొందాలని మీరు చదువుకున్న విద్యాలయానికి, మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ రెడ్డి, రంజిత్ కుమార్, ప్రవళిక ,స్రవంతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుట్టిన శిశువులకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, మార్చి 18, ప్రభాతవార్త



పుట్టిన పసిపాపకు టీకాలు తప్పకుండా వేయించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలో ఉపకేంద్రాన్ని బుదవారం తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంఇ రికార్డులను రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలన్నారు. 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు టీకాలు వేయించడం ద్వారా వ్యాది నిరోదక శక్తి పెంపొందుతుందన్నారు. టీకాలు వేయించడం ద్వారా 8 ప్రాణాంతక వ్యాదుల నుండి కాపాడుతుందన్నారు. పిల్లలు తప్పిపోకుండా టీకాలు వేయించాలన్నారు. పసిపాపలకు టీకాలు వేయిస్తే దనుర్వాత రాదన్నారు. ఈ వేసవి కాలంలో ప్రజలు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం కత్తి సరస్వతి, ఆశా కార్యకర్త సరళ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

ఖానాపురం, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని మంగళవారపేట గ్రామంలోనిరుపేద కుటుంబానికి చెందిన భదవత్ రెడ్య కమలకు 50 కేజీల బియ్యాన్ని సర్పంచ్ గొంది సుజాత నాగేశ్వరరావు బుదవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుషబోయిన రాజు, వార్డ్ మెంబర్లు చేన్నబోయిన భాగ్య వీరన్న, తాళ్ల పెల్లి కవిత, చిన్న, కమలాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పీరు నాయక్, రామ్మూర్తి, మక్కా పెద్ద వెంకన్న, బొల్లు మురళి, బొల్లు రంజిత్, పెద్దబోయిన ఐలయ్య, మటము దేవేందర్, గూగులోతు శ్రీను, అందే రాము, రేఖ, రాజు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్**

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త




పట్టణ పరిశుభ్రత ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. బుధవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ గృహాల వద్దే తడి మరియు పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించాలని తడి (కూరగాయల వ్యర్థాలు) పొడి (ప్లాస్టిక్, కాగితం) చెత్తను (పచ్చ, నీలం) ప్రత్యేక డబ్బాల్లో సేకరించాలని మహిళలకు తెలియజేశారు. ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించే ప్రక్రియను పటిష్టం చేయాలని మున్సిపల్ అధికారులకు తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్స్, మున్సిపల్ సిబ్బంది చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అనిపారిశుధ్య లోపం లేని పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పొన్నాల మనిషా ప్రకాష్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, 5వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

ఖానాపురం, మార్చి 18, ప్రభాతవార్త



మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుదవారం ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించి మందులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని వారి ఆరోగ్యం కోసం నెలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ సెక్రెటరీ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.



## దస్తగిరిపల్లెలోనే రేషన్ ఇవ్వాలి

నల్లబెల్లి, మార్చి 18, ప్రభాతవార్త



గ్రామస్తులందరి సౌకర్యం నిమిత్తం దస్తగిరి పల్లెలోనే రేషన్‌సరుకులు ఇవ్వాలని సర్పంచ్ పులి రమేష్ అన్నారు. బుదవారం ఆయన ఎంఆర్వోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో వృద్దులు, మహిళలు దస్తగిరిపల్లి గ్రామం నుంచి ముచ్చింపుల వరకు వెళ్లి రేషన్ తీసుకొచ్చుకోవడం ఇబ్బందికరంగా ఉందని కావున అధికారులు స్పందించి మా స్వగ్రామమైన దస్తగిరి పల్లెలో నూతన రేషన్ షాపును ఏర్పాటు చేసి తమకు సహకరించాలని వారు కోరారు.

## హిందూ ముస్లింలు ఐక్యతను చాటుకోవాలి

చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త



ఎల్లప్పుడు హిందూ ముస్లింలు ఐక్యతను చాటుకోవాలని ఎస్సై రాజేష్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అంతకుముందు స్థానిక మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రంజాన్ మత సామరస్యానికి ప్రతీతగా నిలుస్తుంది అన్నారు. ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చే సహకారాన్ని వారు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సిద్ధన రమేష్, గ్రామ సర్పంచ్ లు కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, నాను మాస కరుణాకర్, ఉప సర్పంచ్లు దొంతి శ్రీనివాస్, అలువాల శ్రీనివాస్, ముస్లిం మైనారిటీ మండల కమిటీ అధ్యక్షులు ఎండి అయుం, మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పట రమేష్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మజీదు ఇమామ్ అనిసూర్, రెహమాన్, ఎండి రఫీ, మహమ్మద్ నిజాం, ఎండి అంకుస్, ఎంఏ గఫర్, వహీద్, ఖయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నల్లబెల్లి, మార్చి 18, ప్రభాతవార్త

మండలంలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన కక్కెర్ల రాజు అనారోగ్యంతో మరణించగా బ్యాంకు వారు మృతుడి కుటుంబానికి ప్రధానమంనరతి జీవనజ్యోతి చెక్కును బుదవారం అందించారు. రాజు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నల్లబెల్లి బ్రాంచ్ నందు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద సంవత్సరానికి 436/ ఇన్సూరెన్స్ చేసుకున్నందున వీరి కుటుంబానికి రూ.200000 చెక్కును సంబంధిత నామిని అయినా కక్కెర్ల శంకర్ దేవికి యూనియన్ బ్యాంక్ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీరామ్, నల్లబెల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ తేజావత్ నగేష్, సబ్ మేనేజర్ తేజావత్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, క్యాషియర్ రామకృష్ణ, బ్యాంకు మిత్ర అడ్డగట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగుపై అవగాహన సదస్సు

**మొగుళ్లపల్లి, మార్చి18, ప్రభాత వార్త::**

ఉద్యాన పంటల సాగుపై అవగాహన మరియు శిక్షణ సదస్సు ను మండలం లోని ఇస్సిపేట గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జిల్లా ఉద్యానశాఖా అధికారి సునిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉద్యాన పంటల ప్రాముఖ్యత, తక్కువ నీటితో అధిక ఆదాయం పొందే విధానాలు, పంటల విభిన్నీకరణ అవసరాల గురించి వివరించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ మరియు కూరగాయల పంటల సాగు విధానాలు, సరైన సమయంలో నాటే సమయం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి సమర్థ నిర్వహణపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలు, స్థిరమైన మార్కెట్, అధిక దిగుబడి, దీర్ఘకాల ఆదాయం వంటి అంశాలను వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలు, మినీ కిట్లు మరియు ప్లాంటేషన్ కార్యక్రమాలపై రైతులకు వివరించి, ఉద్యాన పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపితే అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ



శాఖ అధికారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా యాప్ వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, అలాగే ప్రకృతి వ్యవసాయంలో చేపట్టాల్సిన విధానాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమం అనంతరం జైన్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధి శ్యాంసుందర్ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ నిర్వహణలో పాటించాల్సిన పద్ధతులు, నిర్వహణ జాగ్రత్తలు మరియు సమర్థవంతమైన వినియోగంపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇస్సిపేట సర్పంచ్ యార ముకుందం ఆయిల్స్ కంపెనీ ప్రతినిధులు వాసు, ప్రీతం, అజయ్, రమేష్, జైన్, ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధులు శ్యామ్ కుమార్, రజనీకాంత్, రైతులు పొన్నాల జనార్ధన్, పోలినేని రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, మహేందర్, సంబంధిత శాఖ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు ర్యాలీ

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చ్ 18 ప్రభాతవార్త:**



యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఆత్మహత్య చేసుకున్న ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ రెండో సంవత్సరం చదువుతున్న శ్రీవిద్య అనే విద్యార్థిని ఆత్మ కు శాంతి చేకూరాలని కాకతీయ యూనివర్సిటీలో ప్రిన్సిపాల్ ఆఫీసు నుండి మొదటి గేటు వరకు బి.ఎస్.ఎఫ్, ఎం.ఎస్.ఎఫ్ ఏ.బి.యస్.ఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మంద భాస్కర్ బొట్ల మనోహర్ మాట్లాడుతూ శ్రీవిద్య అనే విద్యార్థిని యూనివర్సిటీ అధికారుల నిర్లక్ష్య మూలంగా ఆత్మహత్య చేసుకున్నాదని ఆమెను తన తోటి సీనియర్లు వేధింపులకు గురి చేస్తున్నారని సంబంధిత విభాగాధిపతికి చెప్పిన కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా ఆమె మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నదని వెంటనే విభాగాధిపతిని ఆయా పదవీ నుండీ తొలగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఆమె కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.బి. యస్.ఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మందా నరేష్ రాజేష్, నవీన్, సూర్య, తిలక్, చరణ్ స్వాతిక చందన అక్షిత నవ్య శివాని వైష్ణవి అశ్విని వర్షిని రచన వందలాది విద్యార్థులు పాల్గొన్నారు

## రంజాన్ సందర్భంగా దావత్ ఇ ఇఫ్తార్

**ధర్మసాగర్, మార్చి 18 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని భద్రకాళి లాన్స్‌లో రంజాన్ సందర్భంగా దావత్ఇఇఫ్తార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో రమేష్ రాథోడ్ మాట్లాడుతూ ముస్లిం సోదరుల ఉపవాస దీక్ష దేశ ఐక్యత, శాంతికి ప్రతీక అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున ధర్మసాగర్, వేలేరు మండలాలకు చెందిన ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకగా దుస్తులు పంపిణీ చేశారు. ముస్లిం సోదర సోదరిమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు రెండు మండలాలకు చెందిన ముస్లింలతో పాటు ముస్లిం ఏతరులకు కూడా సమిష్టిగా భోజన కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా



నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓలు సదానందం, కొమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, డీటీ సంతోష్, ఆర్ఐలు సురేందర్, అనిత, మండల అధ్యక్షుడు గుగ్రపు రాజేంద్ర ప్రసాద్ రెండు మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్రులు

**మార్చి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



నేడు వరాభవ నామ సంవత్సరం ఉగాది (యుగాది)ని పురస్కరించుకొని వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానములో వసంత నవరాత్రులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడతాయి. ఉదయం 0400 గంటలకు నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట, ఉత్సవానుజ్ఞ ప్రార్థన జరిపి అమ్మవారి నుండి అంగీకారం సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని అభిషేకములు నిర్వహించిన అనంతరం వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభిస్తారు. అనంతరం అమ్మవారికి లక్ష పుష్పార్చన నిర్వహిస్తారు. సాయంకాలం దేవాలయ ఆస్థాన సిద్ధాంతి శ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ చే పంచాంగ శ్రవణం నిర్వహించబడుతుందని ఆలయ ఈఓ శ్రీమతి రామల సునీత తెలిపారు. వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును బుధవారం బ్యాండ్ మేళం చిత్రం యూనిట్ సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన హీరో, హీరోయిన్ రోషన్ శ్రీదేవి మరియు ప్రముఖ రచయిత, నిర్మాత శ్రీ కోన వెంకట్ మరియు దర్శకుడు సతీష్లకు ఆలయ ధర్మకర్తలు శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వర్రావులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ నెల 26వ తేదీన రిలీజ్ కాబోతున్న వారి బ్యాండ్ మేళం చిత్రం పెద్ద హిట్ కావాలని అమ్మవారిని ప్రార్థించారు. నేడు ఉగాది కొత్త సంవత్సరం పురస్కరించుకొని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో తెలంగాణా శాలివాహన (కుమ్మరి) సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ అవునూరి రాంమూర్తి ప్రజాపతి నేతృత్వంలో మట్టితో తయారుచేసిన కొత్త కుండలను బుధవారం ఆలయానికి సమర్పించడం జరిగింది. రాంమూర్తి వెంట జిల్లా అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, ప్రభాకర్ ప్రజాపతి, అవునూరి సంతోష్, ఉరుసు సంఘం వారు ఆవులూరి నాగరాజు, సముద్రాల రాజకోటి, ఆవుప్పురి భాస్కర్, అవునూరి కుమారస్వామి, ఇజ్జగిరి రమేష్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురి పేకాటరాయుళ్ల అరెస్ట్

**ఎస్సై సతీష్.**

**చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త:** మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై పోలంపల్లి సతీష్ తెలిపారు. గ్రామానికి చెందిన చింతపాక ఆంజనేయులు, మొలుగూరి అశోక్, బండారి రాజు, బండారి తరుణ్, బండారి సురేష్, కొమ్మూరి కుమార్ , కీర్తి అశోక్ లు పేకాట ఆడుతున్నారనే సమాచారం



మేరకు దాడులు జరిపి ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. వారి వద్ద నుండి రూ 3500 నగదు, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిషేధిత పేకాటలు ఆడి ఆర్థికంగా నష్టపోయి జీవితాలను, కుటుంబాలను చిన్న భిన్నం చేసుకోరాదని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జూదానికి పాల్పడే వారినీ ఉపేక్షించేది లేదని, ఇలాంటి సంఘటనలు ఏ గ్రామంలో జరిగిన కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

## ఎస్సై సతీష్ ను కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త:**



ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డె శంకర్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సై పోచంపల్లి సతీష్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్సై పోచంపల్లి సతీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ, గాజుల బిక్షపతి మాదిగ, నోముల శ్రీనివాస్ మాదిగ, జిల్లా భూపాలపల్లి మండల అధ్యక్షుడు సిరిపాగి వంటి మాదిగ, జిల్లా ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర భద్రయ్య మాదిగ, చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి కటుకూరి మొగిలి, నాయకులు జేరిపోతుల ఓదెలు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు దూడపాక రాజు మాదిగ, నోముల శివశంకర్ మాదిగ, పార్లపల్లి కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్**

**పరకాల మార్చి 18 (ప్రభాతవార్త )** రైతు పెట్టుబడి సహాయం , తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా యాసంగి 202526 కొరకు కొత్తగా పట్టాదారు పాసుబుక్ వచ్చిన రైతులు, రైతు భరోసా దరఖాస్తు చేసుకోవాలని పరకాల మండల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్ తెలిపారు. ఫిబ్రవరి 28 వరకు



పట్టాదార్ పాస్ బుక్ వచ్చినవారు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారినీ కలిసి దరఖాస్తు చేసుకోగలరు. చివరి తేదీ 25 మార్చి 2026, రైతు సోదరులు రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోవాలని, రైతు భరోసా దరఖాస్తు కొరకు కావలసిన పత్రాలు, పట్టాదారు పాసు బుక్ నకలు కాపీ, ఆధార్ కార్డు నకలు, బ్యాంకు అకౌంట్ ,పాస్బుక్ మొదటి పేజీ లేదా క్యాన్సల్ చేయబడిన చెక్కు మరియు మొబైల్ నెంబరు సమర్పించ వలసి ఉంటుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించబడు రైతు మహోత్సవం, 19 మార్చి నుండి 22 మార్చి 2026 వరకు సిద్దిపేట జిల్లా, నర్మెట్ట మండలం ,నర్మెట్ట గ్రామం నందు నిర్వహించ బడును , ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయం, డ్రోన్స్ సాంకేతికత, ప్రకృతి వ్యవసాయం, ఆయిల్ ఫాం సాగు, వివిధ వ్యవసాయ ఆవిష్కరణలు ప్రదర్శించబడతాయి, రైతులు శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం, రైతు సోదరులు ప్రతి గ్రామం నుండి ఈ కార్యక్రమానికి రావలసిందిగా కోరుచున్నామని, పరకాల మండలం నుండి 19 మార్చ్, 21 మార్చి 2026, వ్యవసాయ మార్కెట్ నుండి బస్సు ఏర్పాటు చేయడమైనది, 22 మార్చ్ నాడు ప్రతి రైతు వేదిక క్లస్టర్ నుండి బస్సు సదుపాయం కలదు కావున రైతు సోదరులు ఈ మహోత్సవానికి పెద్ద మొత్తంలో హాజరు కాగలరని పరకాల మండల వ్యవసాయ అధికారి సోమరాతి శ్రీనివాస్ కోరారు.

## విజన్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

### నవోదయ ర్యాంకర్లకు సత్కారం



**వెంకటాపురం ఆర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండలంలోని విజన్ స్కూల్‌లో ముందస్తు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. యువతరం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలుసుకుని, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణంలో ముందుకు సాగాలని లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి ప్రాముఖ్యత, తెలుగు నూతన సంవత్సర విశిష్టత వంటి అంశాలను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాంప్రదాయ వేషధారణలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా, పాఠశాలకు గౌరవం తీసుకొచ్చిన నవోదయ ప్రవేశ పరీక్షలో ర్యాంకులు సాధించిన విద్యార్థులు రామటెంకి శ్రేష్ఠ మరియు కందుకూరి మేఘనాలను ప్రత్యేకంగా సత్కరించారు. వారి ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల నిర్వాహకులు బాహుబలేంద్రుని వెంకటరామా రావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి విలువలను కూడా అలవరుచుకోవాలని, అదే నిజమైన విద్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొనగా, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహిస్తూ సహకరించారు. మొత్తం మీద ఈ ఉగాది వేడుకలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల గౌరవ భావాన్ని పెంపొందించేలా విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ఏటూరునాగారం వార్త

## యువత చెడు దారులకు వెళ్లకుండా చూడడమే నా లక్ష్యం

### పసర ఎస్.ఐ. తాజుద్దీన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో ఉన్న యువతను చెడు దారులకు వెళ్లకుండా చూడడమే నా లక్ష్యమనిపసర ఎస్. ఐ.తాజుద్దీన్ అన్నారు. నేటి సమాజంలో యువత వక్రమార్గంలోకి నడవకుండా, మత్తుకు బానిస అవకుండా, త్రిబుల్ రైడింగ్,అధిక స్పీడు గా వాహనాలు నడపకుండా మండలంలోని యువతకు అవగాహన కల్పిస్తున్నారు. క్రమశిక్షణలో భాగంగా బుధవారం నాడు హెయిర్ కట్ పై అవగాహన కల్పిస్తూ, స్వయంగా సెలూన్ షాపులకు తీసుకెళ్లి కటింగ్ చేయించి యువత ఇలాగే ఉండాలి అని వారికి సూచనలు చేసినారు.యువకులు ఇంట,బయట పెద్దలతో మర్యాదగా నడుచుకోవాలని,చదువులో ఉన్నత శిఖరాలకు చేరుకొని విద్యావంతులై ఉద్యోగాలు చేసుకొని,జీవితంలో స్థిరపడాలని యువతకు పసర ఎస్. ఐ. అవగాహన కల్పించారు.

## వాటర్ లీకేజీ వల్ల త్రాగు నీటికీ ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

### డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్





**ప్రభాతవార్త ఏటూరు నాగారం మార్చి 18** మండలంలోని ముల్ల కట్ట ( గుర్రంపేట ) మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ లీకేజీ వలన గ్రామస్తులు త్రాగునీటికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని , వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ప్రజలకు త్రాగునీటి వసతి కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్ డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ లీకేజీ వలన పేద ప్రజలు పనులకు వెళ్లి వచ్చి కనీసం త్రాగడానికి నీళ్ల కూడా లేకపోవడంతో గత రెండు మూడు నెలల నుండి నానా ఇబ్బందులు పడుతున్నారని , గతంలో అధికారులకు తెలియజేసిన గాని అధికార యంత్రాంగం ఆ వాటర్ ట్యాంకు దగ్గరికి వచ్చి చూసి వెళ్తున్నారు గాని, సమస్య పరిష్కరించడం లేదు అని గ్రామస్తులు తెలిపారని ఆయన పేర్కొన్నారు, ఆ గ్రామంలో గ్రామ ప్రజలకు ఓట్లు లేవా ఓట్ల కోసం గ్రామాలకు వచ్చి ఓట్లు వేయండి మీకు అన్ని సదుపాయాలు కల్పిస్తామని హామీలు గుప్పించడం తప్ప అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు . భవిష్యత్తు లో ఓట్ల కోసం పార్టీ నాయకులు గ్రామాల్లోకి వస్తే వారికి తగిన గుణపాఠం చెప్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశార న్నారు. ఇప్పటికైనా గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## ప్రకృతి వ్యవసాయ అవగాహన కార్యక్రమం

### గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని రంగాపూర్ గ్రామం నందు బుధవారం రోజున పకృతి వ్యవసాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి బి. సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, రైతులకు స్థిరమైన ఆదాయం అందించడంలో, భూమి ఆరోగ్యాన్ని కాపాడడంలో మరియు పర్యావరణ పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనీ అన్నారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతిల్లో, పంటలు పండించడం వల్ల ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని తెలిపి నారు. ఈ కార్యక్రమంలో డి. హెచ్.ఎస్. ఓ.సంజీవరావు,అవినాష్ వర్మ,పి వేమ, ఇంచార్జ్ ఎం. పి. ఓ.ఎంపీడీవో మమత, మండల వ్యవసాయ శాఖ అధికారి.కే జితేందర్,రంగాపూర్ సర్పంచ్ సమ్మక్క,గోవిందరావు పేట సర్పంచ్ జోగా నాయక్,దాదాసింగ్,గోపాల్ రెడ్డి,సాయికుమార్ పాల్గొ న్నారు. అలాగే ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రకృతి వ్యవసాయం పద్ధతులను అనుసరించేందుకు ఆసక్తి చూపారు. చివరగా,రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అవలంబించి ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేసి, తమ ఆదాయాన్ని పెంచుకోవాలని అధికారులు సూచించారు.

## సుగంధ పంటల రైతులకు చేయూత

### స్పైసెస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ రామన్నతో నాసిరెడ్డి సాంబశివరెడ్డి భేటీ.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** సుగంధ పంటలు సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా, సాంకేతికంగా ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ సభ్యుడు నాసిరెడ్డి సాంబశివరెడ్డి స్పైసెస్ బోర్డు వరంగల్ ప్రాంతీయ నూతన డిప్యూటీ డైరెక్టర్ రామన్నను కోరారు.బుధవారం వరంగల్‌లోని స్పైసెస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన రామన్నను సాంబ శివరెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణలో మిర్చి ప్రధాన వాణిజ్య పంటగా సాగవు తున్నందున రైతులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వివిధ పథకాల ద్వారా నిధులు మంజూరు చేయాలని సూచించారు.అలాగే సాంకేతిక సాగు పద్ధతులను ప్రోత్సహించడంతో పాటు పసుపులో నూతన వంగడాల సాగు అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ములుగు జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి రైతులకు కొత్త విత్తనాలు అందించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు.దీనిపై స్పందించిన డిప్యూటీ డైరెక్టర్ రామన్న, రైతులకు ఉపయోగపడే పథకాల కోసం ప్రధాన కార్యాలయానికి ప్రతిపాదనలు పంపిస్తామని, త్వరలో జిల్లాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పైసెస్ బోర్డు అధికారులు, నాసిరెడ్డి సాంబశివరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రపురం భూములకు రీ సర్వే

### రైతులు సహకరించాలి

### కలెక్టర్ దివాకర టి.ఎస్.





**మల్లంపల్లి ప్రభాత వార్త,** మండలం లోని రామ చంద్ర పురం గ్రామ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం చేపట్టే రీ సర్వేకు రైతులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. గురువారం రామచంద్రపురం గ్రామ రైతు వేదికలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లా డారు. గ్రామంలోని సుమారు 10,500 ఎకరాల వ్యవసాయ భూమిని రీ సర్వే చేసి హద్దులు గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.గతంలో వివిధ కారణాల వల్ల పలువురు రైతులకు పట్టా పాస్‌బుక్కులు రాక ఇబ్బందులు ఎదురయ్యాయని పేర్కొన్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా భూములను 9 బ్లాక్‌లుగా విభజించి, 9 సర్వే బృందాలతో రోజుకు 50-75 మంది పట్టాదారుల భూములను రీ సర్వే చేయనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్, ఆర్డీవో వెంకటేష్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచులు,అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ఉగాది

### పరాభవ నామ సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు పూర్తి

(పరకాల ప్రభాత వార్త ) తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేందుకు పరకాల డివిజన్ వాసులు సిద్ధమయ్యారు. గురువారం పరభావ నామ సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నెల 19 న ఉగాది పండగ జరుపుకోవాలని కొన్ని పంచాంగాలు సూచిస్తుండడంతో ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పూజ సామగ్రి, ఉగాది పచ్చడికి అవసరమైన మామిడి కాయలు, వేపపువ్వు, ఇతరత్రా వాటిని కొనుగోలు చేశారు. మామిడాకుల తోరణాలు, వివిధ రకాల పూలు, పండ్లు తదితర వాటిని సమకూర్చుకున్నారు. ఇదిలా ఉండగా పండగ పురస్కరించుకుని మార్కెట్ లో కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. రైతులు ఏరువాకకు ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ ఏడాది పంటలు బాగా పండాలని, ప్రకృతి అనుకూలించాలని కోరుకుంటున్నారు. మరికొందరు తమ రాశిఫలాలను తెలుసుకోవడంలో నిమగ్నమయ్యారు. ఇంకొందరు ఉగాది రోజున ఇష్టదైవ దర్శనంతో పాటు పండితుల ఆశీర్వాదాలు పొందడం, ఇతరత్రా శుభకార్యాలు



చేపట్టనున్నారు. పంచాంగ శ్రవణం కార్యక్రమాలకు కూడా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. నేడు కుంకుమేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం... భవాని కుంకుమేశ్వర ఆలయ ఆవరణలో గురు వారం పంచాంగ శ్రవణాన్ని నిర్వహించనున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు కోమల్లపల్లి నాగభూషణ శర్మ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ పండితుడు కోమలపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వ ర్యంలో పరభావ నామ నామ సంవత్సరం ఉగాది పంచాంగ శ్రవణం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులు తరలి వచ్చి తమ రాశి ఫలితాలను తెలుసుకోవాలని కోరారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై బడ్జెట్లో 25 వేల కోట్లు కేటాయించాలి




**మార్చి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకై బడ్జెట్లో 25 వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ గిరిజన సంఘం హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పి. వీరన్న నాయక్, పి. శ్రీకాంత్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమకొండలో బుధవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశమైందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దళితులు, గిరిజనుల ఓట్లే ప్రధానమని అన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో దళితులు గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. అందుకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను గ్యారెంటీ కార్డుగా ఉపయోగించి చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిందన్నారు. గిరిజనులకు 15 రకాల వాగ్దానాలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు. గత రెండేళ్ల బడ్జెట్లో గిరిజనులకు కేటాయించిన 30 వేల కోట్లలో కేవలం 4 వేల కోట్లు కూడా ఖర్చు చేయకుండా మిగిలిన వేలకోట్ల నిధులను దారిమల్లించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న 202627 రాష్ట్ర బడ్జెట్లో గిరిజన వాగ్దానాలకు ఇచ్చిన హామీల అమలుకై 25 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నిధులను అంబేడ్కర్ అభయహస్తం పేరుతో ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో సుమారు లక్ష కుటుంబాలు ఉన్నందున 12,000 కోట్లు అవసరమవుతాయన్నారు. సమ్మక్క సారక్క గ్రామీణ అభివృద్ధి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి గిరిజన గూడెం, తండాల గ్రామపంచాయతీలకు ప్రతి ఏటా 25 లక్షలు ప్రత్యేక నిధి కింద ఇస్తామన్నారు, ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 5727 గిరిజన గ్రామ పంచాయతీలకు 1573 కోట్లు కేటాయించాల్సి ఉంటుందన్నారు .గిరిజనులకు మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక్కో కార్పరేషన్. కు 500 కోట్లతో చొప్పున 1500 కోట్ల రూపాయలు ప్రతి ఏటా కేటాయిస్తామన్నారు. మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి 5 జిల్లాల్లో ఐటీడీఏలను ఏర్పాటు చేసి ఒక్కో దానికి రూ.500 కోట్లు చొప్పున ఏడాదికి 2500 కోట్లు, ప్రస్తుతం ఉన్న మూడు ఐ టి డి ఏ లను కలుపుకుంటే మరో 1500 కోట్లు మొత్తం 4 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాజ్యోతి పథకం ద్వారా పదో తరగతి పాస్ అయితే 10వేలు, ఇంటర్ కు 15వేలు, గ్రాడ్యుయేట్ కు 25వేలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కు 1 లక్ష, ఆపైన చదువులకు 5 లక్షలు ఇస్తామన్న హామీకి ఒక్క ఏడాదిలోనే 3 వేల కోట్లకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది, గిరిజనులకు ఇచ్చిన అసైన్డ్ భూములను కాపాడి గిరిజనులకే హక్కులు కల్పిస్తామన్నారు. ఎక్కడైనా అసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కుంటే 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం ఇస్తామన్నారు. రాష్ట్రంలో గిరిజనుల సాగులో ఉన్న ఏడు లక్షలకు పైగా పోడు భూములకు హక్కులు కల్పిస్తామన్నారు. అందుకు సరిపడా నిధులు ఇవ్వాల్సి ఉంటుంది. వీటన్నిటికీ నిధులు కేటాయించేందుకు మార్చి 20 న ప్రవేశపెట్టే 202627 బడ్జెట్లో నిధులను కేటాయించకుంటే గిరిజనుల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బానోత్ జగన్, భూక్య తిరుపతి. భూక్య స్వరూప, రాయపూరి సారయ్య, భూక్య సిద్దు, భూక్య లాలు, అంగడి ప్రభాకర్, ధరావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరుగొండ సబ్ స్టేషన్ లో 1.20 కోట్ల తో అదనపు 5 ఎం వి ఏ ఎం ర్ తో ఆధునికికరణ



**దామెర మండలం మార్చ్ 18,ప్రభాతవార్త**

దామెర మండలం ఊరుగొండ సబ్ స్టేషన్ లో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన విద్యుత్ ని సరఫరా అందించడానికి కోటి 20లక్షల ఖర్చు తో అదనపు 5 ఎం వి ఏ ఎం ర్ ను ఈ రోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ ఎం ర్ టీ మరియు డి ఇ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ విజేందర్ రెడ్డి, డి ఇ ఆపరేటర్ హన్మకొండ పి. మల్లికార్జున్, ఏ డి ఇ ప్రొటెక్షన్ విజయ్, ఏ డి ఇ ఆపరేటర్ పరకాల వంశీ కృష్ణ, ఏ ఇ విశ్వ ప్రసాద్, ఏ ఇ ప్రొటెక్షన్ సుధాకర్, స్థానిక ఏ ఇ గుర్రం రమేష్, లైన్ మెన్లు మనోహర్, గిరిబాబు, రవీందర్, జె ల్ ఎం రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.డి ఇ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు వచ్చినపుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సకాలంలో విద్యుత్ వినియోగదారులకు సత్వర సేవలు అందించాలని అంతేకాకుండా వినియోదారు లకు విద్యుత్ భద్రతపై అవగాహనా కల్పించాలని, సంస్థ అభివృద్ధి కి అందరూ తొడ్పడాలని కోరారు. గత కొద్ది కాలంగా దామెర ఏ ఇ గుర్రం రమేష్ మండలంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా, వచ్చిన సకాలంలో స్పందించి అందరికి అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తూ, వ్యవసాయనికి ఎలాంటి సరఫరా లోపాలు లేకుండా కృషి చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్ట్స్ పంపిణీ



**ఆత్మకూరు, ప్రభాతవార్త మార్చి 18**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని "మా" సోషల్ సర్వీస్ సొసైటీ ప్రధాన కార్యదర్శి నాగబండి శివప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని గొల్లవాడ ప్రాథమిక పాఠశాలలో "మా" సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో, జీడిగం మైత్రేయినిఖిల్ కుమార్ సహకారంతో విద్యార్థులకు సుమారు రూ.10,000 విలువైన స్పోర్ట్స్ టీషర్ట్స్ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగబండి శివప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించేందుకు తమ సొసైటీ ఎప్పటికప్పుడు అవసరమైన సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో జీవితంలో ఎదగాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అవసరాలను గుర్తించి సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. సొసైటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి నాగబండి రేణుక, ఉపాధ్యాయురాలు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## అల్లా దయతో అందరికి జీవితాల్లో ఆనందాలు నిండాలి

**మార్చి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

అల్లా దయతో అందరి జీవితాల్లో ఆనందం నిండాలని మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి అన్నారు. బుధవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్. బీఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండగ సారాంశం గొప్పది, ప్రజలందరూ సోదర భావంతో మెలగాలి, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే శక్తులతో జాగ్రత్తగా ఉందాం అని అన్నారు. ప్రతి ఏడాది రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ ఏర్పాటు చేస్తున్నాము, ఈ పవిత్ర మాసంలో



ప్రజలందరికీ మంచి జరగాలి, భక్తిశ్రద్ధలతో కొలిచే అల్లా దీవెనలు అందరిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సోదా కిరణ్, సంకు నర్సింగ రావు, గ్రేటర్ వరంగల్ మాజీ డెప్యూటీ మేయర్ సిరాజుద్దీన్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు మాసూద్, బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ బాధ్యులు నయీముద్దీన్, ఖలీల్, ఇస్మాయిల్, కమురున్నిసా, నాయీమ్ జుబేర్, అలీ, తక్కళ్లపల్లి వినీల్ రావు, పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులకు ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు

**మార్చి 18, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

టి జి ఎస్ ఆర్ టి సి మేనేజింగ్ డైరెక్టర్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇకనుండి ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంటు ఇవ్వవద్దని సర్కిలర్ జారీ చేయడాన్ని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ ఖండించారు. ఆర్టీసీలో ఇప్పటికే చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని ఈ చిన్న ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ను ఇకనుంచి ఇవ్వమని చెప్పడం సమంజసం కాదని, ఆర్టీసీ కార్మికులందరూ దీనిని వ్యతిరేకిస్తున్నారని అందువలన వెంటనే మేనేజింగ్ డైరెక్టర్ దీని పునః పరిశీలించి ఫ్యామిలీ ప్లానింగ్ ఇంక్రిమెంట్ రద్దు చేసిన సర్కులర్ ను ఉపసంహరించుకోవాలని హనుమంతు ముదిరాజ్ ఎం.డి. ని కోరారు.



ప్రస్తుతము పని భారం పెరిగిపోయి అనేక ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో ఇంకా కావాలంటే కొత్త రాయితీలు ప్రకటించాలని ఉన్నదాన్ని తీసివేసి ఆర్టీసీ ఉద్యోగులకు నిరుశ్చాహానికి గురి చేయవద్దని, ఇప్పటికే చట్టవ్యతిరేక డ్యూటీలతో పెరిగిన పని భారం తో యాజమాన్యం వేధింపులతో సతమతం అవుతున్నారని అన్నారు. కార్మికులు చేసిన కష్టాన్ని గుర్తించి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిపైన దృష్టి కేంద్రీకరించి ఇట్టి సర్కిలను రద్దుచేయించి ప్లానింగ్ ఇంక్రిమెంట్ను కంటిన్యూ చేయాలని హనుమంత ముదిరాజ్ కోరారు.

## మండల రైతు సోదరులు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవాలి.

**హసన్ పర్తి, మార్చి 18, ప్రభాత వార్త.**

రైతు సోదరులకు విజ్ఞప్తి యాసంగి రైతు భరోసా పథకం 202526 కి గాను 28.02.2026 నాటికి కొత్తగా పాస్ బుక్ లు పొందిన రైతులు సంబంధిత ఏ ఈ ఓ లను సంప్రదించి పాస్ బుక్, ఆధార్, బ్యాంకు పాస్ బుక్ లను దరఖాస్తు ఫారం తో జత చేసి కార్యాలయంలో అందజేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీ. సం సురేందర్ రెడ్డి రైతు సోదరులకు విజ్ఞప్తి చేశాడు. ఏదైనా కారణం చేత బ్యాంకు అకౌంట్, మొబైల్ నెంబర్ మార్చుకోవాల్సిన రైతులు కూడా ఏ ఈ ఓ ల ద్వారా ఈ మార్పు లు చేసుకోవచ్చని ఆయన తెలిపాడు. దరఖాస్తులు సమర్పించుటకు చివరి తేదీ 25 మార్చి 2026.

# చేదు కానరాదు..?

**ఫంగస్ తో ఎండిపోతున్న వేప చెట్లు**

**ఉగాది పచ్చడ కు దూరం అవుతున్న వేప పువ్వు**

వరంగల్ సిటి మార్చి18 ప్రభాతవార్త



ఎన్నో ఔషధగుణాలు కల్గిన వేప చెట్టుకు పాడు రోగం తాకి పండుగ కు కానరాకుండా పోతుంది. హిందు సాంప్రదాయ పండుగ ఉగాది రోజున వేప చెట్టు ను పవిత్రం గా భావిస్తారు. అలాంటి వేప చెట్టు కు సంబంధించిన పువ్వు ను ఔషధ గుణాలు గా భావించి పండుగ రోజు సేవిస్తారు. కాని ఉగాది పచ్చడి రుచి చూసే ప్రేమికుల కు నేడు చేదు దూరం అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. బాధలను, కష్టాలను ఓర్పుతో భరించాలని పండుగ రోజున చేదు రుచి తో అనుభవాలు నేర్చుకుంటారు. అలాంటి వేప చెట్టు నేడు పడరాని పాట్లు పడుతుంది. అయుర్వేదంలో సర్వరోగ నివారిణిగా పిలువబడుతున్న వేప నేడు కోలుకోలేని రోగం తో వేల చెట్లు ఎండిపోతూ ఉనికిని కోల్పుయే ప్రమాదాలు పొంచి వున్నాయి.

**ఫంగస్ తో ఎండిపోతున్న వేప చెట్లు**

ఫోమాప్సిస్ అజాడిరక్టై అనే శిలీంద్రం(ఫంగస్) ఆశించడంతో వేప చెట్లు ఎండుతున్నట్లు పలువురు వృక్ష శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. దీనిని కొమ్మ ఎండు తెగులు అని కూడా అంటారు. దీంతో చెట్టు కొమ్మలు పూర్తిగా గోధుమరంగులోకి మారి ఎండిపోయి రాలిపోతాయి. ఫంగస్ గాలి ద్వారా ఒక చెట్టు నుంచి మరో చెట్టుకు వ్యాప్తి చెంది గాలి వీచే దిశలో ఉన్న చెట్లకు వ్యాధి సోకి ఎండిపోతున్నాని తెలిపారు. అంతేకాకుండా వేప కొమ్మాలకు కొత్త గా లేత చిగురు కూడా కొమ్మ ఎండు తెగులు భారినా పడి ఎండుతున్నాయి. ఉగాది పచ్చడి లో వాడుకోవాలో లేదో అని భయపడుతున్నారు. దానితో నేడు జరుగబోయే ఉగాది పండుగ ఒక చేదు అనుభవంగా హిందు సమాజానికి గుర్తుండి పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## డిగ్రీ కళాశాల లో అడ్మిషన్లకు ప్రచారం

వర్ధన్నపేట/మార్చి 18 ప్రభాత వార్త



విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలనే లక్ష్యంతో వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోశయ్య ఆధ్వర్యంలోని అధ్యాపక బృందం బుధవారం ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యం అయి విద్యార్థుల సంఖ్య పెంచేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నూతనంగా గెలుపొందిన సర్పంచ్ సాంబయ్య కు అధ్యాపక బృందం శాలువాతో సత్కరించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న నాణ్యమైన విద్య, వసతులను గ్రామస్తులకు వివరించి కళాశాల ప్రగతికి, విద్యార్థుల సౌకర్యాల మెరుగుదలకు స్థానిక ప్రజాప్రతినిధులు తమ వంతు సహకారం అందిస్తేనే కళాశాల అభివృద్ధి అవుతుందని అన్నారు. అనంతరం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలో అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ల్యాబ్ వసతులపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించేలా ఉన్న పోస్టర్లను సర్పంచ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అర్హులైన విద్యార్థులందరూ ప్రభుత్వ కళాశాలలోని విద్యా ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ సిహెచ్. రాజు, డాక్టర్ కె. సంధ్య, డాక్టర్ పి. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా ఎస్.బి.ఐ బ్యాంక్ ముందు పార్కింగ్

**జాతీయ రహదారి 563 పైనే చోద్యం**

**చూస్తున్న మున్సిపల్ అధికారులు,పోలీసులు**

వర్ధన్నపేట/మార్చి 18 ప్రభాత వార్త

వర్ధన్నపేట పట్టణం జాతీయ రహదారిపైనే వాహనాల నిలుపుతుండడం తో ప్రజలకు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (శీతీ।) వద్ద ట్రాఫిక్ సమస్య నానాటికి జటిలమవుతోంది. బ్యాంకుకు వచ్చే కస్టమర్ల సంఖ్య పెరిగినప్పటికీ, తగిన పార్కింగ్ సౌకర్యం లేకపోవడమే దీనికి ప్రధాన కారణం. బ్యాంకు పనుల నిమిత్తం వచ్చే వారు తమ ద్విచక్ర చక్ర (బైక్) వాహనాలను గంటల తరబడి జాతీయ రహదారిపైనే పార్క్ చేస్తుండడంతో బస్టాండ్ నుండి వరంగల్ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులకు ఈ అక్రమ పార్కింగ్ పెద్ద అడ్డంకిగా మారింది. రోడ్డు ఇరుకుగా మారడంతో డ్రైవర్లు బస్సులను మళ్లించడానికి నానా తంటాలు పడుతున్నారు. ఇది ప్రమాదాలకు కూడా దారితీసే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. బస్టాండ్‌లో మురుగునీటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలి. బ్యాంకు వద్ద అక్రమ పార్కింగ్‌ను నియంత్రించి, బ్యాంకు యాజమాన్యానికి పార్కింగ్ స్థలం కేటాయించేలా ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మానవత్వానికి మరోరూపం "కామ్రేడ్ కూసం రాజమౌళి"

**సంతాప సభలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**

గీసుగొండ ప్రభాత వార్త.

గంగాదేవి పల్లి మాజీ సర్పంచ్‌మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం, అమరజీవి కామ్రేడ్ కూసం రాజమౌళి. దోపిడి విముక్తి పోరాటాలే ఆయనకు ఘనమైన నివాళి" అవుతుందని ఎం సి పి ఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. ఈ సంతాప సభ గ్రామ సర్పంచ్ కూసం స్వరూప రమేష్, సిపిఎం నాయకుడు బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమౌళి అసెంబ్లీ టైగర్ మద్ది కాయల ఓంకార్ అడుగుజాడల్లో చిరుప్రాయం నుంచే ఎర్రజెండా చేతబట్టి నీతి నిజాయితీ విలువలతో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిర్విరామంగా కృషి చేశారని , ప్రజల్లో చైతన్యాన్ని కలిగించి ఐక్యత సాధించి అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అందులో భాగంగానే గంగాదేవి పల్లి గ్రామాన్ని దేశచరిత్రలో నిలిచిపోయే విధంగా ఆదర్శవంతంగా తీర్చిదిద్దారని వేలాదిమందికి తన ఆచరణను అమలు చేసే విధంగా శిక్షణలు ఇచ్చారని ఏ ఎన్నికల్లో పోటీ చేసిన కేవలం నామినేషన్ ఫీజు తప్ప అదనంగా ఖర్చు పెట్టకుండా ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల కోసం పనిచేసిన నిస్వార్థ జీవి అని అన్నారు . వారు నమ్ముకున్న ఎర్ర జెండా విధానాలను వమ్ము చేయకుండా తుది శ్వాస వరకు జీవించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పంట రుణాలు, ఎరువులు, కనీస మద్దతు ధరలు అందించే కృషితో ఊకల్ సొసైటీని ఏర్పాటుచేసి రైతులకు అండగా తీర్చిదిద్దారని మార్కెట్ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి, నాగయ్య జి, రాములు ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి హంసారెడ్డి, రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ , మండల నాయకులు ఆకుల రుద్ర ప్రసాద్ , ఇతర నాయకులు, వారి బంధు మిత్రులు ,కుటుంబ సభ్యులు, వరంగల్ జిల్లాలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా దాదాపు పదివేల మంది సంతాప సభకు హాజరై వారి ఆత్మకు శాంతి కలిగించారు.



## వర్ధన్నపేటలో సివిల్ సప్లై అధికారుల మెరుపు దాడులు

**15 డొమెస్టిక్ సిలిండర్లు సీజ్**

వర్ధన్నపేట/మార్చి 18 ప్రభాత వార్త



వర్ధన్నపేట పట్టణంలోని పలు టిఫిన్ సెంటర్లపై సివిల్ సప్లై అధికారులు బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా గృహ అవసరాలకు వాడే (డొమెస్టిక్) గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు ఉపయోగిస్తున్నారనే పక్కా సమాచారంతో ఈ తనిఖీలు చేపట్టారు. మొత్తం 5 టిఫిన్ సెంటర్లలో తనిఖీలు చేయగా, 15 డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గృహ అవసరాల కోసం ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సిలిండర్లను కమర్షియల్ ప్రయోజనాల కోసం వాడటం చట్టరీత్యా నేరమని అధికారులు స్పష్టం చేశారు. ఎవరైనా అక్రమంగా సిలిండర్లను నిల్వ ఉంచినా లేదా నిబంధనలు అతిక్రమించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల అనంతరం సివిల్ సప్లై అధికారులు అందించిన ఫిర్యాదు మేరకు వర్ధన్నపేట ఎస్ఐ సాయిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## హజ్ యాత్రికుల కోసం వైద్య శిబిరం

వరంగల్ సిటి మార్చి18 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ వరంగల్ వారి ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు బుధవారం ఐఎంఎ హాల్ లో ఎంజీఎం స్పెషలిస్ట్ వైద్యులచే హజ్ యాత్రికుల కోసం వైద్య పరీక్షలు, ఫిట్‌నెస్ శిబిరం నిర్వహించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో నిర్వహించారు. వరంగల్ జిల్లాలో 64 మంది హజ్ యాత్రికులు ఉండగా నేడు 57 మంది నమోదు చేసుకొని వ్యాక్సినేషన్ వేయించుకోవడం జరిగిందన్నారు. మిగిలిన వారు ఫిట్ నెస్ వైద్య పరీక్షలు చేయించుకోవాలని సయ్యద్ షా గులాం అఫ్జల్ బియ్బాని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం స్పెషలిస్ట్ వైద్యులు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్బుజ్ అహ్మద్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హజ్ సొసైటీ వరంగల్ అధ్యక్షులు జనాబ్ మహ్మద్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ , అడ్వకేట్ షేక్ అబ్దుల్ ఖలీల్, రబ్బాని ఇస్లామియా కాలేజ్ పాత విద్యార్థుల సంఘం అధ్యక్షులు మహ్మద్ అఫ్జల్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలువ్యాధి నిరోధక వంగడాలు వాడాలి

గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ మండలంలోని రైతువేదికలో రైతు శిక్షణ కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు శిక్షణ ఇచ్చారు. పంటలను వ్యాధులనుండి రక్షి ంచుకోవడం, అధిక దిగుబడుల కొరకు వ్యాధి నిరోధక వంగడాలను ఉపయోగించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం పత్తి శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న సూచించారు. జాతీయ ఆహార భద్రత జిల్లా కన్సల్టెంట్ సారంగం మాట్లాడుతూ వరి తక్కువ కాలంలో కోతకు వచ్చే విధంగా తెగుళ్ల బారి నుండి తట్టుకునే వంగడాలను ఉపయోగించాలని రైతులకు తెలిపారు. మండల ఉద్యానవన అధికారి ఏం. తిరుపతి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్, ఉద్యానవపథకాల గురించి వివరించగా ఇఫ్కో సంస్థ ప్రతినిధి నానో యూరియా ఉపయోగం గురించి వివరించారు. ఈ విధంగా శాస్త్రవేత్తలు అనేక వంటలు వాటి రక్షణ గురించి అధిక దిగుబడిల గురించి శాస్త్రవేత్తలు రైతులకు పూర్తిగా అర్థమయ్యే రీతిలో వివరించారు.

# బహ్మాండంగా బ్రహ్మోత్సవాలకు సకల ఏర్పాట్లు

## - అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పాలకుర్తి మండలం వల్మిడి గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 23నుండి ప్రారంభం కానున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపైన బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా డీసీపీ రాజమహేంద్ర నాయక్, సంబంధిత అధికారులతో మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వామివారి బ్రహ్మోత్సవాల కోసం వివిధశాఖల అధికారులు సమన్వయముగా పని చేయాలనీ ఆయా శాఖల అధికారులు వారిపరిధిలో గల ఏర్పాట్లన్ని పక్కాగా చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారంగా సీటింగ్ ఏర్పాట్లు ఉండాలని, విద్యుత్ సరఫరాలో ఆటంకం ఉండకూడదని, ట్రాఫిక్, క్యూలైన్, పార్కింగ్ తదితర అంశాల్లో భక్తులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా స్వామివారి దర్శనం సులభంగా దర్శనం చేసుకొని వెళ్లేలా పోలీస్ బందోబస్తు ఉండాలని, తాగునీటి కోసం మంచినీళ్ల ట్యాంకర్‌లని, మెడికల్ క్యాంపుని ఏర్పాటు చేయాలనీ, అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా సరిపడా బస్సులను ఆర్టీసీ వారు అందుబాటులో పెట్టాలని, పంచాయతీరాజ్ శాఖ అధికారులు అవసరమైనచోట రోడ్ మరమ్మత్తులు చేయాలనీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లను పంపించాలని, ఫైర్ వెహికిల్ కూడా అందుబాటులో పెట్టాలని, శానిటేషన్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేపట్టాలని, ఫుడ్‌సేఫ్టీ అధికారులు, భోజనాలను చెక్ చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో వెంకన్న, ఏసీపీ నర్సయ్య, ఆలయ ఈఓ, పాలకుర్తి తహసీల్దార్, విద్యుత్, వైద్య, పంచాయతీరాజ్, పోలీస్, ఆర్టీసీ, ఫైర్, పంచాయతీ రాజ్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షా కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో జిల్లాలోని లింగాలఘనపురం మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, అలాగే దేవరుప్పుల మండలకేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ సెకండరీ పాఠశాల పరీక్షాకేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, హాజరు వివరాలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశ్నపత్రాల పంపిణీ విధానం, పర్యవేక్షణ ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల్లో ప్రశ్నపత్రాల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా సరిచూసుకోవాలని సూచించారు. పరీక్ష తరగతి గదుల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వైద్య సదుపాయాలు సరిగా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారులకు, సిబ్బందికి విధుల్లో బాధ్యతగా ఉండాలని తెలిపారు. అదే విధంగా దేవరుప్పుల మండల కేంద్రపరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఔషధాల నిల్వలు, వైద్యులు, నర్సుల హాజరు రిజిస్టర్, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. వైద్య సిబ్బంది అందరూ అందుబాటులో ఉన్నారా? టీకాలు సరిగా వేస్తున్నారా? రోగులకు సరైన చికిత్స అందిస్తున్నారా? వంటి విషయాలపై ఆరా తీశారు. ఈ క్రమంలో రోగులకు సమయానికి మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణీలు, శిశువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, తాగునీరు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు, అవసరమైన అన్ని మందులు నిల్వలో ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవలు మెరుగుపడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు.



## రైతు మహోత్సవంలో రైతులు ఉత్సాహంగా పాల్గొనాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

*జనగామ టౌన్, మార్చి 18 ప్రభాతవార్త :*

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మహోత్సవం-2026లో రైతులు ఉత్సాహంగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైతులను కోరారు. బుధవారం వ్యవసాయ, ఉద్యానవన, ఆయిల్ ఫెడ్, అనుబంధ శాఖల అధికారులు, ఆర్‌టీసీ డిపో అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమానికి సంబంధించి రైతులకు ఎటువంటి సమస్య రాకుండా, ఈ కార్యక్రమంలో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తెలంగాణలో అతిపెద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రైతు భరోసా నిధుల విడుదల వంటి కార్యక్రమాలతోపాటు వివిధ వ్యవసాయ ఉత్పత్తులకు, యంత్ర పరికరాలకు సంబంధించిన ఎగ్జిబిషన్లు, స్టాళ్లు ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారని, నేరుగా శాస్త్రవేత్తలతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి రేపటినుండి మొదలుకొని నాలుగు రోజులపాటు వివిధ కార్యక్రమాలు రైతులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతులు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, మార్కెటింగ్, ఉద్యానవన తదితర శాఖలకు సంబందించిన అధికారులు పాల్గొన్నారు.



## కొడకండ్ల ఆస్పత్రిని 30పడకల ఆస్పత్రిగా చేయాలి

## - ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

*కొడకండ్ల, మార్చి 18 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి బుధవారం అసెంబ్లీలో సంబంధిత మంత్రికి స్పీకర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆరోగ్యశాఖ మంత్రి రాజనరసింహను హైదరాబాద్‌లోని వారి క్యాంపు కార్యాలయంలో ఆమె మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యఅంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సదుపాయాల అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలను మంత్రికి వివరించారు. ఈ మార్పువల్ల ప్రాంతంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయని, అత్యవసర పరిస్థితుల్లో సమీప ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని తెలియజేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిని శ్రద్ధగా విన్న మంత్రి దామోదర రాజనరసింహ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో చర్చించి ఆసుపత్రి అప్‌గ్రేడేషన్‌కు అవసరమైన చర్యలు తీసుకుంటానని, మంజూరుకు పూర్తిగా సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా యశస్వినిరెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికోసం ప్రభుత్వం తరఫున మరింత సహకారం అందించాలని కోరారు.



# జనగామ వార్త



## కేజీబీవీలో బాలికలకు న్యూట్రిషన్ కిట్ పంపిణీ

*బచ్చన్నపేట, మార్చి 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలోని బాలికలకు న్యూట్రిషన్ కిట్‌ను మిషన్ శక్తి వింగ్ నుండి అందించారు. ఈ కార్యక్రమంలో జిసిడివో గౌసియా, ఆర్బిఎస్‌కె టీమ్ కృపాకర్, అశోక్, మిషన్ శక్తి శారద, పవిత్ర, కేజీబీవీ ప్రత్యేకాధికారి గీత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైఖరిపట్ల జీపీ కార్మికుల రాస్తారోకో

*దేవరుప్పుల, మార్చి 18 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ దేవరుప్పులలో జిపి కార్మికులు బుధవారం రోడ్డెక్కారు. దేవరుప్పుల చౌరస్తావద్ద మండలంలోని పలు గ్రామాల జిపి కార్మికులు రాస్తారోకో నిర్వహించగా కార్యక్రమానికి జిపి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి బస్వ రామచందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిరంకుశంగా పోలీస్‌నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులతో జిపి కార్మికుల ఉద్యమాన్ని అణిచివేయాలనుకోవడం సమంజసం కాదన్నారు. ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించేందుకు అనుమతించకుండా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టులు చేసి ఇబ్బందులకు గురి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా జీతాలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ఆన్లైన్‌లో నమోదుకాని గ్రామపంచాయతీ సిబ్బంది పేర్లను వెంటనే ఆన్లైన్‌లో నమోదు చేయలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు సంగీ కరుణాకర్, నాయకులు వారాల సోమరాజు, గానగాని ఉప్పలయ్య, కోశాధికారి బెజగం పరమేష్, గొడిశాల సోమన్న, ఉప్పుల ఐలయ్య, దావల శ్రీనివాస్, జోగు కలమ్మ, చింత రామచందర్, బొందుగుల రమేష్, చెరుపెల్లి కుమార్, గడ్డం సోమయ్య, గడ్డంబాబు, భాషపాక పద్మ, రేణుక, చింత నరసింహ, సట్ల యాదగిరి, కార్మికులు పాల్గొన్నారు.



# మహిళలు సాధికారత సాధించాలి

**- చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్**

నర్సంపేట, మార్చి 18, ప్రభాతవార్త

మహిళలు సాధికారత సాధించినప్పుడే ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. బుధవారం నర్సంపేట పట్టణం 3వ వార్డు పరిధిలోని స్వయంకృషి (ఎస్ఎల్ఎఫ్) మహిళా సంఘం సభ్యుల ఆహ్వానం మేరకు మహిళా సాధికారత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళా సాధికారత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన స్వయంకృషి (ఎస్ఎల్ఎఫ్)మహిళా సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు



తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి వంటి పథకాలపై మరియు వడ్డీ లేని రుణాల గురించి వివరించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని, పొదుపుతో పాటు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని, మహిళా సంఘాలను బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎస్ఎల్ఎఫ్ మహిళా సంఘ సభ్యుల కోరిక మేరకు వారు అడిగిన మహిళా బిల్డింగ్‌ను అతి త్వరలోనే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు మున్సిపల్ చైర్మన్‌ను, కౌన్సిలర్లను శాలువాతో ఘనంగా సత్కరించి, ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ ముత్తినేని వెంకన్న, 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, 5వ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్, ఎస్ఎఫ్ఎఫ్ మహిళా సంఘ సభ్యులు, 3వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## పల్లె సీమలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు

నల్లబెల్లి, మార్చి 18, ప్రభాతవార్త



పల్లె సీమలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలని నాడు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సూక్తిని నిజం చేస్తూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో ఉపాధి హామీ నిధులనుండి సిసి రోడ్డు పనులు మంజూరు చేయగా ఆ పనులను స్థానిక సర్పంచ్ కడుదురి అనిత శ్రీనివాస్ అధ్యక్షతన తిరుపతి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో పక్కా రోడ్ల నిర్మాణ ఏర్పాటుతోపాటు సంక్షేమ పథకాల అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మండల కార్యదర్శి జిల్లా మునీందర్, నందిగామ గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్, స్థానిక ఉప సర్పంచ్ ఊరటి మోనిక, పార్టీ గ్రామ అధ్యక్షుడు గోవిందు రంజిత్, నాయకులు బత్తిని మహేష్, జంగిలి మోహన్, పోగుల కుమారస్వామి, పడాల భాగ్యశ్రీ, స్థానిక వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగు ఎంతో లాభదాయకం

**-జిల్లా అధికారి తరుణ్**

చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త



ప్రస్తుతం రైతులకు ఆయిల్‌ఫామ్ పంట సాగు ఎంతో లాభదాయకమని ఉద్యానవన శాఖాధికారి తరుణ్ అన్నారు. చెన్నారావుపేటలోని రైతులు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ ఇతర అనుబంధ శాఖలపైన శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న జిల్లా అధికారి మాట్లాడుతూ ఒక సారి పంట చేతికి వచ్చిందంటే ప్రతి యేట దిగుబడి పెరిగి రైతులకు లాభాలు వస్తాయన్నారు. దీనికి ప్రభుత్వం సబ్సిడీ, ప్రోత్సహకాన్ని ఇస్తున్నందున రైతులు వినియోగించుకోవాలన్నారు. అలాగే వ్యవసాయ యంత్ర పరికరాలకు సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటించడం ఎంతో మంచిదన్నారు. అలాగే ఇందులో పాల్గొన్న ప్రాంతీయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త రాములు నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్‌రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు శాస్త్రవేత్తలు పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మప్రాజెక్టు జిల్లా డైరెక్టర్ విజయనిర్మల, ఏవో గోపాల్‌రెడ్డి, సారంగం, ఏఈవోలు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు ఉగాధి వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త

తెలుగు నూతన సంవత్సర ఉగాధి పర్వదిన ముందస్తు వేడుకలు మండలంలోని పలు పాఠశాలల్లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని బోజర్వు ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం రవీందర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఉగాధి పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు పంపిణి చేశారు. అలాగే ఉగాధి పర్వదిన విశిష్టత, పచ్చడి యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, వెంకటేశ్వర్లు, విజేందర్‌రావు, శ్వేతశ్రీ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో ఉగాధి పర్వదిన వేడుకలు ముందస్తుగా నిర్వహించారు. స్థానిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో తయారు చేసిన ఉగాధి పచ్చడిని అందించారు.



## జల్లి ఆరోగ్య ఉపకేంద్రానికి అద్దె 'భవన' కష్టాలు

**-యేండ్లు గడుస్తున్నా అసంపూర్తిగానే పల్లెదావఖాన భవనం**

**-ఖాళీ చేయాలంటున్న ఇంటి యజమాని**

**-అయోమయ స్థితిలో ఆరోగ్య సిబ్బంది**

**-సర్పంచ్‌ను కలిసి వేడుకోలు**

చెన్నారావుపేట, మార్చి 18, ప్రభాతవార్త



మంజూరి అయిన పక్కా భవనం నిర్మించి యేండ్లు గడుస్తున్నా పూర్తికాక పోవడంతో ప్రైవేటు అద్దె గదుల్లో సిబ్బంది పడరాని పాట్లు పడుతున్న దుస్థితి మండలంలోని జల్లి గ్రామంలో నెలకొంది. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే క్షేత్రస్థాయిలో మెరుగైన వైద్యం అందించి ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పల్లె దావఖానలకు(ఆరోగ్య ఉపకేంద్రాలకు) పక్కా భవనాలు మంజూరి చేసింది. ఇందులో భాగంగానే జల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె దావఖాన నిర్మాణ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. యేండ్లు గుడస్తున్నా నిర్మాణం పూర్తి కాకుండా నిలిచిపోయింది.

**-ఖాళీ చేయాంటున్న యజమాని...**

కాగా పక్కా భవనం లేకపోవడంతో ఉపకేంద్ర నిర్వాహణకు ఆరోగ్య సిబ్బంది ఇదే గ్రామంలో గదిని కిరాయికి తీసుకొని కొనసాగిస్తున్నారు. కాగా ఇటీవలే సంబంధిత ఇంటి యజమాని ఖాళీ చేయాలని చెప్పడంతో సిబ్బంది అయోమయానికి గురువుతున్నారు. అటు భవనం పూర్తికాక ఇటు ఇంటి యజమాని వెళ్లమని చెప్పడంతో ఉపకేంద్ర నిర్వాహణకు ఆటంకాలు ఏర్పడుతున్నాయంటున్నారు. ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని ఆవాసపల్లెలు, గ్రామాలకు ఆరోగ్య సేవలు అందించాల్సి ఉంటుంది. రోజు వారి విధుల నిర్వాహణ వైద్య సేవలకు అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉందని సిబ్బంది వాపోతున్నారు. ఇదే విషయంపై ఆరోగ్య ఉపకేంద్రం, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు గ్రామ సర్పంచ్ యాట సుధాకర్‌ను కలిసి తమకు సహకరించాలని విన్నవించుకున్నారు.

**-భవనాన్ని పరిశీలించిన సర్పంచ్...**

కాగా గ్రామ సర్పంచ్ సుధాకర్‌తో పాటు ఉపసర్పంచ్ మేర్గు బాబులు బుధవారం అసంపూర్తి భవనాన్ని పరిశీలించారు. ఇతర గ్రామాల్లో పూర్తి అయిన భవనాలు ఇక్కడ ఆగిపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు నిధులు ఎన్ని వచ్చాయి. ఎంత ఖర్చు చేశారో తెలియాల్సి ఉందన్నారు. సకాలంలో పూర్తి చేయాల్సిన కాంట్రాక్టర్ ఇలా ఆలస్యం చేయడం తగదన్నారు. దీనిపై సంబంధిత జిల్లా అధికారులు సంప్రదించి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ పేర్కొన్నారు. వీరివెంట అంబాల బిక్షపతి, పొలిశెట్టి చిట్టిబాబు, పొర్ర చిన్న మోహన్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**-మార్కెట్ చైర్మన్ పాలాయి**

చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త



గ్రామాలు, గిరిజన తండాలు పల్లెల్లో మౌళిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పాతముగ్దుంపురం గ్రామంలో బుధవారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇవే కాకుండా రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్,సిద్దెన రమేష్, గ్రామ సర్పంచ్ ననుమాస కర్ణాకర్‌గౌడ్, ఉపసర్పంచ్ అలువాల శ్రీనివాస్, కంది కృష్ణచైతన్యరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శంషోద్దిన్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**-ఖాదర్‌పేటలో...:**అలాగే మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ గూడ సంధ్య మహేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్, ఉపసర్పంచ్ చాపల మధూకర్‌లు ప్రారంభంచారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతో జాతీయ ఉపాధిహామి సబ్‌ప్లాన్ ద్వారా మంజూరి అయిన రూ.15లక్షలతో నిర్మించే రోడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకే కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, మాజీ ఎంపిపి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, కృష్ణచైతన్యరెడ్డి, మోహన్‌నాయక్, మైబూసింగ్ రాథోడ్, బాలునాయక్, మార్కెట్ డైరెక్టర్ అశోక్, ఏఈ సుజన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులను మెడికల్ అన్ ఫిట్ చేయాలి

**భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, మార్చి18, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులను మెడికల్ అన్ ఫిట్ ప్రకటించి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం శాసనసభలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ... పలు ముఖ్య అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. సింగరేణి సంస్థలో పనిచేస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న ఉద్యోగులను మెడికల్ అన్‌ఫిట్‌గా ప్రకటించి, వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అలాగే భూపాలపల్లి డివిజన్‌లో కరోనా సమయంలో



పనికి హాజరు కాలేదనే కారణంతో డిస్మిస్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి ఉద్యోగుల సొంతింటి కలను నెరవేర్చేలా గృహ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. భూపాలపల్లి సింగరేణి ఉపరితల గని ప్రభావిత ప్రాంతాలు అయిన గడ్డిగానిపల్లి, కొండపల్లి గ్రామాలను పునరావాసం కల్పిస్తూ తరలించాలని సూచించారు. అలాగే లొంగిపోయిన నక్సలైట్లకు గృహ వసతి తో పాటు వ్యవసాయ భూమిని ఇవ్వాలని, చెల్పూర్ జెన్కో ద్వారా విడుదల అవుతున్న బూడిద వలన దుబ్బపల్లి గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కావునా ఆ గ్రామాన్ని తరలించాలని కోరారు. భూపాలపల్లి మండలం గొల్ల బుద్దారం, అజాంనగర్ , నందిగామ , రాంపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఫారెస్ట్ అధికారులు ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా నూతనముగా ఏర్పాటు అయిన కొత్తపల్లి గోరి మండలంలో పోలీసు స్టేషన్ భవనము లేదు, కావునా నూతన పోలీసు స్టేషన్ భవనమునకు మంజూరి ఇవ్వాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కూడా ఏర్పాటు చేయాలని కోరారు.

# ఉద్యాన పంటల సాగుపై అవగాహన సదస్సు

మొగుళ్లపల్లి, మార్చి18, ప్రభాత వార్త

ఉద్యాన పంటల సాగుపై అవగాహన మరియు శిక్షణ సదస్సును మండలంలోని ఇస్సిపేట గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ఉద్యానశాఖా అధికారి సునిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉద్యాన పంటల ప్రాముఖ్యత, తక్కువ నీటితో అధిక ఆదాయం పొందే విధానాలు, పంటల విభిన్నీకరణ అవసరాల గురించి వివరించారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ మరియు కూరగాయల పంటల సాగు విధానాలు, సరైన సమయంలో నాటే సమయం, సమతుల్య ఎరువుల వినియోగం, నీటి సమర్థ నిర్వహణపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే ఆయిల్ పామ్ పంట సాగు ద్వారా రైతులకు లభించే ప్రయోజనాలు,



స్థిరమైన మార్కెట్, అధిక దిగుబడి, దీర్ఘకాల ఆదాయం వంటి అంశాలను వివరించారు. ఉద్యాన శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, డ్రిప్ ఇరిగేషన్ సదుపాయాలు, మినీ కిట్లు మరియు ప్లాంటేషన్ కార్యక్రమాలపై రైతులకు వివరించి, ఉద్యాన పంటల సాగు వైపు రైతులు మొగ్గు చూపితే అధిక లాభాలు సాధించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ యూరియా యాప్ వినియోగంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని, అలాగే ప్రకృతి వ్యవసాయంలో చేపట్టాల్సిన విధానాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. కార్యక్రమం అనంతరం జైన్ ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధి శ్యాంసుందర్ రైతులకు డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ నిర్వహణలో పాటించాల్సిన పద్ధతులు, నిర్వహణ జాగ్రత్తలు మరియు సమర్థవంతమైన వినియోగంపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇస్సిపేట సర్పంచ్ యార ముకుందం ఆయిల్ఫ్ కంపెనీ ప్రతినిధులు వాసు, ప్రీతం, అజయ్, రమేష్, జైన్, ఫినోలెక్స్ కంపెనీ ప్రతినిధులు శ్యామ్ కుమార్, రజనీకాంత్, రైతులు పొన్నాల జనార్ధన్, పోలినేని రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, మహేందర్, సంబంధిత శాఖ సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరిక**

**కూలీలు, ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లకు పలు సూచనలు**

చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త:

ఇసుక రవాణా విషయంలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు వద్ద ఇసుక క్వారీ ని ప్రత్యక్షంగా సందర్శించి, పరిశీలించారు. అనంతరం కూలీలు, ట్రాక్టర్ ల యజమానులు, డ్రైవర్ల కు ఎస్సై పోచంపల్లి సతీష్ పలు సూచనలు, నిబంధనలను, జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే ట్రాక్టర్లకు ఇసుక లోడింగ్ చేయాలని తెలిపారు, ప్రతి ట్రాక్టర్ కు నంబర్ ప్లేట్లు తప్పనిసరిగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. నంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక లోడింగ్ చేయరాదని కఠినంగా ఆదేశాలు జారీ చేశారు. తనిఖీల నేపథ్యంలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను వదిలిపెట్టబోమని హెచ్చరికలు జారీ చేశారు. ట్రాక్టర్ల ఇంజన్ ల తోపాటు డబ్బాలకు సైతం



నంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని అన్నారు. ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్ తో పాటు అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు ఉండాలని పేర్కొన్నారు. డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సులు ఉండాలని ఆదేశించారు. మైనర్లు ట్రాక్టర్లను నడిపినచో డ్రైవర్లతోపాటు, ఓనర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమించి సరైన పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కేసులు కేసులు తప్పవని అన్నారు. నిబంధనలను అతిక్రమించి ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవాన్ని స్పష్టం చేశారు. రోడ్డు నిబంధనలను అతిక్రమించరాదని అన్నారు. శాంతిభద్రత పరిరక్షణ కోసం, ప్రభుత్వ నిబంధన అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై పోచంపల్లి సతీష్ ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లు, కూలీలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. చిట్యాల మండలంలోని కాల్వపెల్లి ఇసుక క్వారీ వద్ద ఇసుక లోడింగ్ చేసే కూలీలకు మరియు ట్రాక్టర్ యజమానులకు చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ గారు పలు కీలక సూచనలు జారీ చేశారు. క్వారీ వద్ద క్షేత్రస్థాయిలో పర్యటించిన ఆయన, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలని స్పష్టం చేశారు.

**ముఖ్యమైన సూచనలు:**

**నిర్దేశిత సమయం:** ప్రభుత్వ నిబంధనల మేరకు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మాత్రమే ట్రాక్టర్లకు ఇసుక లోడింగ్ చేయాలి.

**నెంబర్ ప్లేట్ తప్పనిసరి:** నెంబర్ ప్లేట్ లేని ట్రాక్టర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక పోయరాదు. ప్రతి ట్రాక్టర్‌కు స్పష్టమైన నెంబర్ ప్లేట్ ఉండాలి.

**పత్రాల లభ్యత:** ట్రాక్టర్ యజమానులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలి. అలాగే డ్రైవర్ల వద్ద చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి.

**మైనర్ డ్రైవింగ్‌పై నిషేధం:** మైనర్లు ఎవరైనా ట్రాక్టర్ నడిపినట్లు తెలిస్తే, సదరు వాహన యజమానులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**కేసుల నమోదు:** నిబంధనలు అతిక్రమించి అక్రమంగా లేదా సరైన పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తే అట్టి ట్రాక్టర్లపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు మరియు ప్రభుత్వ నిబంధనల అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.




# ఎంఎస్‌పి మండల ఇన్చార్జిగా మాదుగుల వీరయ్య

టేకుమట్ల మార్చి 18 ప్రభాతవార్త:



ఎం ఎస్ పి టేకుమట్ల మండల ఇన్చార్జిగా కుందన పెల్లి గ్రామానికి చెందిన మాదుగుల వీరయ్యను. ఏకగ్రీవంగా నియమించినట్లు. ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ పత్రిక పట్టణంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గత 20 సంవత్సరాలుగా ఏకధాటిగా పనిచేసిన. మాదుగుల వీరయ్యను గుర్తించి. ఎం ఎస్ పి మండల ఇన్చార్జిగా ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎం ఎస్ పి మండల ఇన్చార్జిగా ఎన్నికైన మాదుగుల వీరయ్య మాదిగ మాట్లాడుతూ. నాపై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పిన జిల్లా, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ. రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమం బోలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ, సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ, రేణిగుంట్ల సంపత్ మాదిగ, కన్నూరు సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, అక్కల భద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రేణిగుంట శంకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శంకర్ మాదిగ, ఎం ఎస్ పి మండల ప్రధాన కార్యదర్శి అంబాలసారయ్య మాదిగ, మండల నాయకులు ఎలుకటి నరసయ్య, బాల శంకర్ మాదిగ, ఇల్లందుల సుమన్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల ఉపాధ్యక్షులు మచ్చపైడి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**వైద్యాధికారిణి రాగల్ల మోనిక**

**ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత మల్టీస్పెషల్టి వైద్య శిబిరం**

చిట్యాల, మార్చి 18 ప్రభాతవార్త ;

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం అలబడుతుందని వైద్య అధికారిని డాక్టర్ రాగల మోనిక అన్నారు. ప్రజా పాలన ప్రణాళిక లో భాగంగా మండలంలోని ఒడితల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మల్టీస్పెషల్టి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డెంటల్ కు సంబంధించి 4, ఆప్తాలిక్ 6, ఆర్థోపెటిక్ 53, జనరల్ మెడిసిన్ 58, పీడియాట్రిక్ 3, గైనిక్ 12, 136 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని వైద్యాధికారిణి డాక్టర్ రాగల మోనిక తెలిపారు. శిబిరంలో గైనకాలజిస్ట్ సంధ్య, జనరల్ మెడిసిన్ డాక్టర్ జ్యోతిక, పీడి యాట్రిక్ డాక్టర్ మానస, డెంటిస్ట్ డాక్టర్ మోనిక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా గ్యాస్ సరఫరా చేయాలి

**-గ్యాస్ గోదాంలను తనిఖీ చేసిన జెసి కె.అనిల్‌కుమార్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీగా గ్యాస్ సరఫరా చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని రైల్వే గేట్ ప్రాంతం హెచ్.పి గ్యాస్ ఏజెన్సీ, మల్యాల లోని శ్రీధర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్యాస్ రిజిస్టర్ వివరాలు, డెలివరీ రిజిస్టర్స్, ఆన్‌లైన్‌లో వచ్చిన జాబితా వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెసి



మాట్లాడుతూ డబుల్ సిలిండర్ తీసుకున్న వారిని గుర్తించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సరఫరా చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సరఫరా చేస్తున్న గ్యాస్ సిలిండర్‌లను గుర్తించి కేసముద్రం మండలం ఉప్పరపల్లిలో డోమెస్టిక్ గ్యాస్, హెచ్.పి, భారత్, ఇండియన్ తదితరుల ఏజెన్సీలపై నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం డిమాండ్‌కు అనుగుణంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అనవసరంగా ముందస్తు గ్యాస్ బుకింగ్‌లు చేయరాదన్నారు. గ్యాస్ కొరత ఉందని తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జెసి వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి రమేష్‌నాయక్, తహశీల్దారు రాజేశ్వర్, సిబ్బంది ఉన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రైతులు పంట మార్పిడి పద్ధతిని అలవర్చుకోవాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి18,ప్రభాతవార్త:



రైతులు పంట మార్పిడి పద్ధతిని అలవర్చుకొని పంట దిగుబడిని పెంచుకోవాలని మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు అన్నారు. వరి పంట క్షేత్ర దినోత్సవం సందర్భంగా బుధవారం ఏవో తిరుపతిరెడ్డి, ఏఈవో రంజిత్ కుమార్ లతో కలసి మండలంలోని రెడ్యాల పరిధి సికింద్రబాద్ తండాలో క్షేత్ర సందర్శన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏక పంట విధానం వలన పంటకు సోకిన తెగుళ్ల పురుగులకు సంబందించిన అవశేషాలు భూమిలో నిల్వ ఉండడం వలన అదే పంటను తిరిగి వేయడం ద్వారా చీడపీడల బెడద ఎక్కువ అవుతుందన్నారు. రైతులు పంటమార్పిడి వేయడం ద్వారా బూసారం మెరుగు పడుతుందని భూమి గుల్లబారి నేల నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, నేలకు అవసరం అయిన సూక్ష్మపోషకాలు అందుబాటులోకి రావడంతో పాటుగా పంటకు మేలు చేసే మిత్ర పురుగుల సంతతి వృద్ధి చెందుతుందన్నారు. రైతులు సాంకేతిక సలహాలు, సూచనల కొరకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.

## నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు

**-మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్**

బయ్యారం,మార్చి18,ప్రభాతవార్త:



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యవసాయ రంగంగా పరిగణించే ఈ ఉగాది పండుగ రైతన్న జీవితంలో సుఖసంతోషాలతో జీవిస్తూ, పచ్చని పాడిపంటలతో ఇల్లందు నియోజకవర్గ రైతాంగం వర్ధిల్లాలని కోరారు. శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినం ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరి ఇంట సుఖసంతోషాలు వెలిగిస్తూ భోగభాగ్యాలతో వర్ధిల్లాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

గార్ల,మార్చి18,ప్రభాతవార్త:



గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నక్క శివకృష్ణ డిమాండ్ చేశారు. రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు ఆయన ఆధ్వర్యంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని స్థానిక తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతు భరోసా అందిస్తామని, మహిళలకు రూ.2500 ప్రతి నెల ఇస్తామని, జాబ్ క్యాలెండర్ ఏర్పాటు చేసి ఉద్యోగ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని పెన్షన్లు పెంచుతామని 6గ్యారెంటీలు, 420 హామీలతో గద్దెనెక్కి రెండు సంవత్సరాలు గడిచినా హామీల అమలులో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. తక్షణమే ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా నాయకులు రాము, బుచ్చిబాబు, సత్యనారాయణ, నాగరాజు, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

గార్ల,మార్చి18,ప్రభాతవార్త:

గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలను ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి.నాగూర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు సంవత్సరంతో ప్రారంభమవుతుందని పండుగ రోజున షడ్రుచులతో కలపి ఉగాది పచ్చడిగా సేవిస్తారని, పంచాంగ శ్రవణం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామ్మోహన్‌రావు, చార్లీ, పున్నంచందర్, రాజేష్, సుందరయ్య, వీరన్న, మేఘన, అనూష, లావణ్య, సిబ్బంది పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

గార్ల,మార్చి18,ప్రభాతవార్త:



గార్ల మండలంలోని జామా మసీద్‌లో కమిటీ అధ్యక్షులు ఎం.డి షఫీయుద్దీన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బానోత్ పార్వతి హత్తిరాంనాయక్, ఉప సర్పంచ్ జరీనా బేగం చేతుల మీదుగా ముస్లింలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్రమాసంలో ముస్లిం సోదరులకు తోడ్పాటు అందించడం ఆనందంగా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రహీంఖాన్, ఇమ్రాన్, జిలాని, హైమద్, జాని, వహీద్, జాని, జాన్‌ఖాన్, ఆర్.ఐ రామకృష్ణ, జిపిఓ దీపక్ పాల్గొన్నారు.

## సింగారంలో బోర్‌వెల్ మరమత్తు పనులు చేయించిన సర్పంచ్

బయ్యారం,మార్చి18,ప్రభాతవార్త:



బయ్యారం మండలం సింగారం గ్రామ పంచాయతీలోని అంగన్వాడి కేంద్రంలో చేతిపంపు పనిచేయడం లేదని అంగన్వాడి టీచర్ సర్పంచ్ సపావత్ సరస్వతి రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన సర్పంచ్ దగ్గరుండి బోర్‌వెల్ మరామత్తు పనులు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలోని అన్ని సమస్యలను విడుతల వారిగా పరిష్కరిస్తామన్నారు. అంగన్వాడి సిబ్బంది, నాయకులు గంగావత్ చందర్‌రావు తదితరులు ఉన్నారు.

## రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**-వ్యవసాయ అధికారి కే.రాజు**

బయ్యారం,మార్చి18,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయం అందించేందుకు అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద కొత్తగా నమోదు చేసుకునే దరఖాస్తులను నేటి నుండి స్వీకరిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి 28లోపు పట్టాదార్ పాస్‌పుస్తకాలు వచ్చి డిజిటల్ సంతకాలు పూర్తి అయిన రైతులు చివరి తేది మార్చి 25లోపు దరఖాస్తు చేసుకోవాలని, గతంలో పాస్‌బుక్ వచ్చి దరఖాస్తు చేసుకొని వారు కూడా ప్రస్తుతం చేసుకోవచ్చని సూచించారు. రైతుభరోసాకు దరఖాస్తు చేసుకునే వారు పట్టా పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, రైతుభరోసా దరఖాస్తు ఫారంతో మీ వ్యవసాయ విస్తరణ అధికారిని కలసి దరకాస్తు చేసుకోవాలని ఏవో సూచించారు.

## నూతన సంవత్సరం ప్రపంచ శాంతికి నాంది కావాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి18,ప్రభాతవార్త:



నూతన సంవత్సరం ప్రపంచ శాంతికి నాంది పలుకాలని శుభోదయం సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం స్థానిక బ్యాంక్ కాలనీలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం సందర్భంగా నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ, జాతి విద్వేషాలు లేకుండా ప్రపంచ ప్రజలు ఐకమత్యంతో కలసి జీవించాలని కోరారు. పాలకుల నియంతృత్వ, పాషవిక పోకడలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రపంచ శాంతి అందరి లక్ష్యం కావాలన్నారు. అనంతరం కవితాగానం చేసిన కవులను సన్మానించారు. సంకెపల్లి కీర్తనారెడ్డి, శ్రావిక, బొడ్డ వెంకటయ్య, అమర్‌నాథ్, అజీజ్‌ఖాన్, మాధవరావు నాగేశ్వరరావు, నరేష్, రవీందర్, పాపయ్య, లక్ష్మి కాంతారావు, వీరయ్య, శంకరచారి, భరత్, శ్రీపాద సంతోష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుకలు

మహబూబాబాద్ టౌన్,మార్చి18,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని ఎంపి యుపిఎస్ మోడల్ పాఠశాలలో నిర్వహించిన ముందస్తు ఉగాది వేడుకల్లో 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తయారుచేసిన ఉగాది పచ్చడిని విద్యార్థులకు పంపిణీ చేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాలలో సమస్యలు, అవసరాలను తెలుసుకొని త్వరలోనే సమస్యలు, అవసరాలను పరిష్కరించే దిశగా కృషిచేస్తానన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం వారిని సన్మానించారు. చిదిరాల జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు వీరేశం, ప్రవీణ్‌కుమార్, గీతావాణి, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## పరాభవ నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ..

తొర్రూరు మార్చి 18 ప్రభాతవార్త

తొర్రూరు మండలం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పరాభవ నామ సంవత్స ర నూతన పంచాంగ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు ఈ



సందర్భంగా అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ రాష్ట్ర కార్యదర్శి వింజమూరు సుధాకర్, తొర్రూర్ మండలం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఒలేటి లక్ష్మణా చార్యులు సంయుక్తంగా మాట్లాడుతూ వేదమంత్రాల ఘోషతో ప్రారంభ మయ్యి ఈ శుభక్షణం దేశం ధర్మపదంలో నడవాలని రాష్ట్రం సమృద్ధితో వెలగాలని, గ్రామాలు ఐశ్వర్యంతో కళకళలాడాలని వారు ఆకాంక్షి ంచారు మన మూలాలను మరవకుండా సంస్కృతిని నిలబెట్టే వారే నిజమైన వారసులని ఈ నూతన సంవత్స రంలో ధైర్యం ధర్మం ఐక్యతలే మన అసలు శక్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రమణ శర్మ వెంకటా చార్యులు, గోవర్ధనం రాము, వెన్నప్ప, మోహన్ శర్మ ,కాందూరి వేణుగోపాల్, బూరుగడ్డ సంపత్ కుమార్ ఆచార్యులు కిరణ్. తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలి భాజపా మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్

నర్సింహులపేట,మార్చి18 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని



భాజపా మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ రమేష్ బాబుకు వినతిపత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై స్పష్టత లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి,బీజేవైఎం మండల అధ్యక్షుడు పొదుపు గంటి ఆంజనేయులు,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్ర నితీష్ కుమార్,పొన్నం ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం

నరసింహుల పేట మార్చి 18 ప్రభాతవార్త

మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో బుధవారం రోడ్డు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ పుప్పాల రవీందర్ మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాస రోజు రాజశేఖర్ మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సాకారంతో స్మశాన నాటిక వైపు వెళ్లే రహదారికి నూతన సిసి రోడ్డును ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైదం మల్లయ్య ఉపసర్పంచ్ రామ్మూర్తి దేవస్థానం కమిటీ సభ్యులు మధుసూదన్ యూత్ నాయకులు ఉపేందర్ వార్డు సభ్యులు వెంకన్న ఉపేంద్ర పృథ్వి వెంకటమ్మ కృష్ణ వినయ్ పాల్గొన్నారు



## ముందస్తు గా ఉగాది వేడుకలు.

తొర్రూరు మార్చి 18 ప్రభాతవార్త

మండలంలోని చెర్లపాలెం గ్రామ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో శ్రీ పరాభావ నామ సంవత్స ర ఉగాది ముందస్తు వేడుకలను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎం. డి యాకుబ్ అలీ అధ్యక్షతన బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు భాషోపాధ్యాయులు సూరం ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ పండుగ విశేషాన్ని వివరించి ఈ పండుగ మన జీవితం లో నూతన ఉత్సా హాన్ని నింపాలని ఆకాంక్షి ంచారు. ఉగాది పచ్చడి షడ్రుచులతో మానవ జీవితానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జంగా తనూజా, ఎ. కరుణాకర్ రెడ్డి, స్వర్ణలత, కవిత, పద్మావతి, మాలిని, భవాని, ఉమా మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజాబాట

నర్సింహులపేట,మార్చి18 ప్రభాతవార్త

విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామాల్లో ప్రజాబాట కార్యక్రమం చేపడుతున్నామని విద్యుత్ శాఖ మరిపెడ ఏడిఈ శ్రీనివాస్ అన్నారు.బుధవారం ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏఈ



పాండునాయక్ ఆధ్వర్యంలో మండలంలోని జగ్గు తండా,గోపాతాండ, పెద్దనాగారం స్టేజి,కొత్తతండా,అమీర్యతండా, నర్సింహులపేట కాలనీ, పడమటిగూడెం గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ .. నాణ్యమైన విద్యుత్ వైర్లు,పరికరాలను భద్రతా సూత్రాలను పాటించాలన్నారు.విద్యుత్ ఉత్పత్తిని పొదుపుగా వాడుకోవాలన్నారు.పొలాల్లో వంగిన స్తంభాలు, వేలాడుతున్న తీగలు,విద్యుత్ నియంత్రికలు తక్కువ ఎత్తులో ఉంటే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ప్రమాదాలు జరగకు ండా తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరించారు.రైతులు 1912 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పెదమాముల యాకయ్య,భూక్య సోనీ,అజ్మీర సత్తెమ్మ, అజ్మీరా రాజేందర్,విద్యుత్ శాఖ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

నర్సింహులపేట,మార్చి 18 ప్రభాతవార్త

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని ఎస్ఐ మాలోత్ సురేష్,డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ నాయక్ అన్నారు.బుధవారం రాత్రి మండల కేంద్రంలోని మసీదులో కాంగ్రెస్ పార్టీ మండల ముస్లీ మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు పలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమించారు.అనంతరం ఇఫ్తార్ విందును ప్రారంభించారు.ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాలోత్ సురేష్ మాట్లాడుతూ.. అందరూ సోదర భావంతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సింహులపేట గ్రామ సర్పంచ్ పెదమాముల యాకయ్య,ఉప సర్పంచ్ కాస యాకయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జినుకల రమేష్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దస్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి చిర్ర సతీష్,ముస్లిం అజీజ్ మోలానా సాబ్,ఎండి మైనుద్దీన్,నయీం పాషా,అమీర్ పాషా,ఇమ్రాన్ ఖాన్,మైపా పాషా,అంజాద్ పాషా,మస్తాన్,ఎండి అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## నూతన పంచాంగం ఆవిష్కరణ

తొర్రూరు,మార్చి 18, ప్రభాతవార్త

బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్



సెక్రెటరీ ఇంజమూరి సుధాకర్ స్వగృహంలో శ్రీ పరభవ నామ సంవత్స ర పంచాంగ ఆవిష్కరణ తొర్రూరులో వింజమూరి సుధాకర్ గారి సమక్షంలో నిర్వహించారు.తొర్రూరు బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఒలేటి లక్ష్మణాచార్యులు మరియు దంతాలపల్లి మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలంపల్లి రమణ శర్మ మరియు ధూప దీప నైవేద్యాలు జిల్లా ఉపాధ్యక్షులు తాండూరి వేణుగోపాల ఆచార్యులు ఒలేటి వెంకటాచార్యులు వెన్నప్ప మోహన్ శర్మ గోవర్ధన్ రాము బూరుగడ్డ సంపత్ కుమార్ చార్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి...

**వసతి గృహాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి.....**

**అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో...**

తొర్రూరు మార్చి 18 ప్రభాతవార్త

గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వత్సల్ టోప్పో, అధికారులకు సూచించారు బుధవారం మండల కేంద్రం అమ్మాపురం రోడ్డు, గోపాలగిరి రోడ్డు లోని రెండు పడకల గదుల నిర్మాణం, స్థితిగతులను స్వయంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా అదన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం,అని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇచ్చేందుకు జిల్లాలో ఇప్పటికీ నిర్మాణాలు పూర్తి చేసి వివిధ దశలలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు, పెండింగ్ పనులు అంతర్గత అభివృద్ధి, విద్యుత్ కలెక్షన్స్, త్రాగునీరు సౌకర్యం, డ్రైనేజీలు, తదితర పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు, పెద్ద వంగర మండల కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, పిల్లలకు పక్కా కామన్ డైట్ మెనూ ప్రకారం కచ్చితంగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, స్నాక్స్ అందించాలని, నాణ్యమైన ఆహార పదార్థాల ద్వారా రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు డైట్ లో సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రత్యేక తరగతులు నూతన డిజిటల్, తరగతులు నిర్వహించాలని, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బందికి సూచించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సానిటేషన్, చేయాలని, పెండింగ్ ఫైళ్ళ ను వెంటనే క్లియర్ చేయాలని సిబ్బందికి సూచించారు,ఈకార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో గణేష్, తహసీల్దారులు శ్రీనివాస్, వినోద్, ఎంపీడీవో వేణుమాధవ్, పాల్గొన్నారు



# ఈఏంఆర్ఎస్, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,

*కొత్తగూడ మార్చి 18 ప్రభాత వార్త :*

!!!ఏహెచ్ఎస్ విధులలో నిరక్ష     ్యంగా వ్యవహరించిన హెచ్ఎం, వార్డెన్ల కు షోకాజ్ నోటీస్,!!!అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలలో ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయాలి. బుధవారం జిల్లా కలెక్టర్ కొత్తగూడ మండలం పోగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు, ఈఎంఆర్ఎస్ లోనీ తరగతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టాక్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం ఆహారం అందించాలని, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులు గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ తగిన జాగ్రత్తలు పాటించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లో ప్రతి తరగతి గది, వసతి గృహంలోని రూములను, వంట సిద్ధం చేసే ప్రదేశం, డైనింగ్ హాల్, టాయిలెట్స్, డార్మెటరీలను తనిఖీ చేసి స్వయంగా విద్యార్థులతో మాట్లాడారు.పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్ అందించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను వాడాలని, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా అవగాహన కల్పించాలని, ప్రతి విద్యా సంస్థలు, వసతి గృహాలలో పిల్లల ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని, స్టాక్ రిజిస్టర్, అప్డేట్ చేసుకోవాలని, వంట నిమిత్తం ఎల్పిజి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వసతి గృహం నిర్వహణ లో అలసత్వం వహించిన ప్రిన్సిపల్ ఆదిలక్షి     ్మ, వార్డెన్ అనూష, లకు శోకాజు నోటీస్ జారీ చేయాల్సిందిగా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో పిల్లలకు అందించే విద్యా, బోధనలు ఆహార పదార్థాల పంపిణీలను నిరక్ష     ్యం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఏంఆర్ఎస్ ప్రిన్సిపల్ గోవిందరావు, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో మునవర్ బేగ్ తదితరులు ఉన్నారు.






## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్లో ముందస్తు ఉగాది వేడుకలు...

*కేసముద్రం 18 ప్రభాతవార్త....*



తెలుగు సంవత్సరాది శ్రీ పరాభావ నామ సంవత్సర వేడుకలు కేసముద్రం స్టేషన్ హైస్కూల్ లో ముందస్తు గా నిర్వహించారు. పిల్లలకు తెలుగు సంవత్సరం అయినా ఉగాది పర్వదినం రోజున ఉగాది పచ్చడి, భక్ష్యాలు, వివిధ పిండివంటలు, మామిడితోరణాలు మొదలగు వాటిని ఎలా ఉపయోగించాలి. ఏ విధంగా పండుగ నిర్వహించాలి ఆరోజు ఉగాది పచ్చడి యొక్క షడ్రుచులను గురించి పిల్లలకు చక్కగా తెలుగు ఉపాధ్యాయులు సురేష్, లక్షి     ్మ కుమారి, సత్యనారాయణ వివరించడం జరిగింది. ఈ పరాభవనామ సంవత్సరంలో కామ, క్రోధ, ఇంకా చెడు అలవాట్ల కు పరాభవం కలిగి జీవితంలో అన్ని మంచి జరగాలని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీ బి రాజు గారు కోరుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ నరసింహారెడ్డి కుమారస్వామి కృష్ణవేణి మధు శ్రీనివాసులు మదన్మోహన్ ముదిగిరి సదయ్య,భద్ర సింగ్ శ్రీవిద్య నాగయ్య శ్రీనివాస్ రాజేందర్ జ్యోతి పాల్గొన్నారు

## లక్ష్మక్క జాతరకు వేళాయె

### ఈనెల 21 నుండి మూడు రోజులు

*గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త*

మండల, మండలేతర ప్రాంతాల నుండి గిరిజన కుటుంబాలు అశేషంగా తరలివచ్చి సందడి చేసే లక్ష ్మక్క జాతరను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు ప్రారంభించారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం తర్వాత వచ్చే మొదటి ఆదివారం రోజు నుండి మూడు రోజులపాటు ఈ జాతర నిర్వహించుకోవడం మండలంలో గత అనేక దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్నది. తొలుత మండలంలోని అప్పరాజుపల్లి ప్రాంతంలో ఈ జాతర ప్రారంభం కాగా అది మండలంలోని మరో రెండు తండాలకు విస్తరించి గత కొన్ని సంవత్సరాలుగా ఈ జాతర వైభవంగా కొనసాగుతున్నది. అప్పరాజుపల్లి శివారులోని జోషితండకు చెందిన ధారావత్ కుటుంబం వారి ఆధ్వర్యంలో వంశపారపర్యంగా లక్ష ్మక్క జాతర కొనసాగుతూ వస్తున్నది. ఆ తర్వాత పొనుగోడు సమీపంలోని పడమటి తండా, గుండెంగ సమీపంలోని గుడి తండాలో కూడా ఈ లక్ష ్మక్క జాతర నిర్వహణకు బీజం పడి యేటేటా ఘనంగా జాతరను నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ఈ నెల 19న పరాభవనామ నూతన సంవత్సర ఉగాది పర్వదినం జరుపుకుంటున్న క్రమంలో ఆ తర్వాత వచ్చే మొదటి ఆదివారం అనగా ఈనెల 21 నుండి 23 వరకు లక్ష ్మక్క జాతర వేడుకలు జరుపనున్నారు. జోషి తండా కు చెందిన జాతర నిర్వాహకులు ధారావత్ బిచ్చు, దారావతు నత్తు, ధారావత్ వీరు ల ఆధ్వర్యంలో అక్కడి లక్ష ్మక్క గుడి వద్ద జాతర ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. జాతర ప్రారంభం సందర్భంగా ఈనెల 21న గుడిలో లక్ష ్మక్క దేవత కు నూతన వస్త్రాలతో అలంకరణ చేపట్టి ఊరేగింపు నిర్వహిస్తారని, ఆ తెల్లవారి ఆదివారం అమ్మవారికి తలంబ్రాల వేడుక జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా పడమటి తండాలో, గుడి తండాలో కూడా జాతర నిర్వహణకు ఏర్పాట్లు ప్రారంభించారు. సంబంధిత పూజారులు జాతర నిర్వాణకు ముందు అటవీ ప్రాంతాల నుండి వెదురు లంక ను జాతర స్థలాలకు తరలించి గుళ్ళ వద్ద ప్రతిష్టించి వేడుకలకు శ్రీకారం చుట్టనున్నారు. వేసవికాలం కారణంగా ఎండలు దంచి కొడుతున్నప్పటికీ అదేమీ లెక్క చేయకుండా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో జనం ఈ జాతరకు తరలివచ్చి తల్లులను దర్శించుకొని పూజలు చేస్తారు. వంట వార్పు చేసుకొని జాతర ప్రాంగణంలోనే విందు ఆరగించి వెళుతారు. జాతర జరిగే మూడు రోజులు ఈ మూడు తండాలలో జన సందడి చోటుచేసుకోనుంది. జాతరలో చేపట్టే ప్రభ బండ్ల ప్రదర్శన కూడా ఇక్కడ విశేషతను సంతరించుకుంటుంది.



## నవోదయ కు అరవింద విద్యార్థులు రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంకు

*గూడూరు, మార్చి 18, ప్రభాతవార్త*

జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో స్థానిక అరవింద విద్యాలయ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ పాఠశాల నుండి నవోదయ ప్రవేశ పరీక్ష రాసిన వారిలో పింగిలి ఆద్య రాష్ట్ర స్థాయిలో 11వ ర్యాంక్ సాధించగా మరో విద్యార్థి పింగిలి అద్వైత్ 90వ ర్యాంక్ సాధించి నవోదయలో ప్రవేశానికి అర్హత సాధించారు. ఈ మేరకు బుధవారం ఆ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో నవోదయ ప్రవేశ పరీక్షలు ఉత్తమ ఫలితాలు సాధించిన ఈ ఇద్దరు విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ మాట్లాడుతూ జవహర్ నవోదయ విద్యాలయంలో ఈ సంవత్సరం తమ విద్యాలయం నుండి ఖచ్చితంగా సీట్లు సాధించాలనే దృఢ సంకల్పంతో తమతో పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక దృష్టి సారించి కృషి చేయడం జరిగిందని అన్నారు. ఈ విషయంలో తమకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పింగిలి స్వరూపతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

*నరసింహుల పేట మార్చి 18 ప్రభాత వార్త*

మండలంలోని వంతడ పల ఎంపీ యుపిఎస్ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజు తమతోటి విద్యార్థులకు చక్కటి విద్యను అందించారు ఈ కార్యక్రమంలో ఒకరోజు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా లోకేష్ ఉపాధ్యాయులుగా మనోజ్ శివాని వర్షిని కృప నిఖిల్ మణిదీప్ వరుణ్ తేజ హెచ్ఎం వై క్రాంతి కుమార్ ఉపాధ్యాయులు నరసింహారావు మహేందర్ రెడ్డి అనిత శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



## హుండీ లెక్కింపు

*నర్సింహులపేట మార్చి 18 ప్రభాత వార్త*

మండల కేంద్రంలో చిన్న తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం భక్తుల ద్వారా విరాళంగా వచ్చిన ఉండిని లెక్కించారు భక్తుల ద్వారా కానుకగా 1,72112 రూపాయలు రావడం జరిగిందని ఈవో వెంకట్రావు రావు తెలిపారు ఈ ఉండి లెక్కింపు కార్యక్రమంలో పరిశీలకులుగా ఎం అనిల్ కుమార్ చైర్మన్ జైపాల్ రెడ్డి అర్చకులు నందనాచార్యులు రాంబాబు జూనియర్ అసిస్టెంట్ శేఖర్ ధర్మకర్త జ్యోతి రాములు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలకు శ్రీకారం చుట్టే శుభదినమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షి తంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని, జిల్లా అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని పండుగ వేడుకలను నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు. శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, పరిశుభ్రమైన వాతావరణంలో ఉగాది వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ ఉగాది ప్రతి ఒక్కరికి శాంతి, సమృద్ధి, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షి ంచారు.

## వినియోగదారులు హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్గి ఉండాలి

### -జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

వినియోగదారులు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. ప్రపంచ వినియో గదారుల దినోత్సవం సందర్భంగా "సురక్షి తమైన ఉత్పత్తులు – నమ్మకమైన వినియోగదారులు" అనే నినాదంతో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యత లేని వస్తువులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొనుగోలు సమయంలో బిల్లులు తప్పనిసరిగా తీసుకుని భద్రపరచాలని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత వినియోగదారుల ఫోరంను సంప్రదించి న్యాయం పొందాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఎల్పీజీ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లకు ముఖ్యమైన సూచనలు చేశారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. అలాగే, ఏజెన్సీ వారీగా స్టాక్ లభ్యత, రోజువారీ సరఫరా పరిస్థితి, ఆయిల్ కంపెనీలకు పంపిన ఇండెంట్లు, పెండింగ్ బుకింగ్స్ తదితర అంశాలను సమీక్షి ంచారు. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుని సరఫరా వ్యవస్థను మెరుగుపరచాలని అధికారులను మరియు డీలర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చల్లా మధుసూదన్, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఎల్డియం తిరుపతి, వ్యవసాయ అధికారి బాబూరావు, ఫుడ్ ఇన్స్ పెక్టర్ వరుణ్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్ పావని వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, ఫిర్యాదు నమోదు విధానం వంటి అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ఎల్పీజీ డీలర్లు పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారు పాస్‌బుక్స్ పొందినవారు ఇలా చేస్తే అకౌంట్లలోకి రూ.6,000

గీసుగొండ ప్రభాతవార్త

తెలంగాణలో ఈ నెల 22న ప్రభుత్వం తొలి విడత రైతు భరోసా నిధులు విడుదల చేయనుంది. 2026 ఫిబ్రవరి 28 లోపు కొత్త పట్టాదారు పాస్‌బుక్స్ పొందినవారు పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. పాస్‌బుక్, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలతో వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి దరఖాస్తు ఫామ్ పూర్తి చేసి సమర్పించాలి. అధికారులు పరిశీలించి అర్హుల జాబితాలో చేరుస్తారు. దాన్ని బట్టి ప్రభుత్వం రూ.6,000 ఖాతాల్లో జమ చేస్తుంది.అని సంబంధిత అధికారులు రైతులకు తెలిపారు.

# షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పర్వదినం

### -అన్ని వర్గాల వారు నూతన పనుల ప్రారంభం

### -తెలుగు రాష్ట్రాల్లో నేడు ఘనంగా జరుపుకొనున్న ఉగాది పండుగ

మహబూబాబాద్ ప్రతినిధి,మార్చి18,ప్రభాతవార్త:

తెలుగు రాష్ట్రాల్లో అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటారు. నేటి నుండి తెలుగు నూతనసంవత్సరం ప్రారంభమవుతుంది. ఈ రోజు పండితుల ద్వారా ప్రజలు తమతమ రాశిఫలాలు ఏ విధంగా ఉన్నాయో, వాటికి ఏ గ్రహశాంతులు చేయాలో నూతన పంచాగ శ్రవణం చెప్పించుకోవడం జరుగుతుంది. షడ్రుచులతో ఉగాది పచ్చడి చేసుకుంటారు. అన్నిభావనలను చెప్పే బావం ఇందులో ఇమిడి ఉంది. పచ్చడిలో కలిపే ఒక్కొక్క పదార్థానికి ఒక్కొ భావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి, ఆనందానికి, ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం, వేప పువ్వు చేదు, బాధ కలిగించే అనుభవాలు, చింతపండు పులుపు, నేర్పును అందిస్తుంది. మామిడి ముక్కలు



వగరు, కొత్త సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితుల నుండి ధైర్యంగా ఎదుర్కొనే స్థాయికి మార్చుతుంది. ఉగాది పర్వదినం సందర్భంగా రైతులు తమ పాడిపంటలు సంమృద్ధిగా ఉండాలని ఉగాది రోజున వ్యవసాయ పనులను ప్రారంభిస్తారు. అదేవిధంగా పశువులను శుభ్రంగా అలంకరించి తాడు పెనవేస్తారు. ఈ రోజు ఏ పనిచేసినా సంవత్సరం పొడవునా మంచి శుభం జరుగాలని మంచి పనులను ప్రారంభిస్తారు.

## రాష్ట్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్లో యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కుమార్ లోధ్ డిమాండ్ చేశారు. బుధవారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ ఎస్.సతీష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి సక్రమంగా కేటాయించలేదని, అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టబోయే 2026–27 బడ్జెట్‌లో బడ్జెట్లో 20శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని,12యూనివర్సిటీలకు బ్లాక్ గ్రాంట్ 2వేలకోట్ల రూపాయలు కేటాయించాలని, అభివృద్ధికి కింద మరో 5వేల కోట్ల రూపాయలు కేటాయించాలని కోరారు. కాకతీయ విశ్వవిద్యాలయానికి రూ.190కోట్లు బ్లాక్ గ్రాండ్ ఇవ్వాలని, అభివృద్ధికి కింద మరో 500 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వందసంవత్సరాలలోకి అడుగుపెడుతున్న సందర్భంలో వేయికోట్ల రూపాయలు కేటాయించాలని, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు అందర్నీ అబ్జార్బ్ చేస్తూ తక్షణమే యుజిసి పే స్కేల్స్ ఇవ్వాలని, పార్ట్ టైం అధ్యాపకుల్ని కాంట్రాక్ట్ అధ్యాపకులుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఫ్యాక్టరీ క్లబ్ చైర్మన్ డాక్టర్ దామెర బిక్షపతి, డాక్టర్ ఎస్.సతీష్‌కుమార్, డాక్టర్ సదానందం, డాక్టర్ ఆర్.కళ్యాణి, డాక్టర్ రాజు, డాక్టర్ శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య కు శ్రద్ధాంజలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ ఎమ్మెస్సీ (5ఇయర్) ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ రెండవ సంవత్సర విద్యార్థిని శ్రీవిద్య ఆకస్మిక మరణానికి సంతాపంగా రసాయన విభాగంలో విభాగ అధిపతి ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి శ్రద్ధాంజలి కార్యక్రమం నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ వి.రామచంద్రం, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి .మనోహర్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ సుమలత తోపాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని శ్రీవిద్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళి అర్పించారు.

## అంతర్జాతీయ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 ప్రభాతవార్త :





చెన్నైలోని జాయ్ వ్యవసాయ అగ్రిటెక్ విశ్వవిద్యాలయంలో ఈనెల 26, 27 తేదీలలో నిర్వహించ నున్న అంతర్జాతీయ అగ్రిటెక్ వ్యవసాయ సదస్సుకు కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఇద్దరు అధ్యాపకులు ఆహ్వానం పొందారు. జర్నలిజం విభాగానికి చెందిన సహాయ ఆచార్యులు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, భౌతిక శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ ఎల్.జితేందర్ సంయుక్తంగా సిద్ధం చేసిన "వ్యవసాయ ఆర్థిక శాస్త్రం – సుస్థిర అభివృద్ధి" అనే అంశంపై పరిశోధన పత్రాన్ని సదస్సులో ప్రవేశపెట్టేందుకు ఆమోదం లభించినట్లు కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, డాక్టర్ ఎల్.జితేందర్‌లను కళాశాల అధ్యాపక వర్గం, విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

## ఆచార్య లింగమూర్తికి రిటైర్డ్ ఆచార్యుల సంతాపం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య లింగమూర్తి ఆకస్మిక మరణం విద్యారంగానికి తీరనిలోటు అని రిటైర్డ్ కేయూ ఆచార్యుల సంఘం సంతాపాన్ని సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అధ్యాపకుల సంఘం ప్రెసిడెంట్ ఆచార్య సదానందం మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీకి న్యాక్ ఏ గ్రే రావడానికి, యూజీసీ నుండి నిధులు సేకరించడానికి, తెలంగాణ ఉద్యమంలో ఆచార్య లింగమూర్తి విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వెంకటనారాయణ , ఆచార్య సమ్మయ్య, ఆచార్య రవీందర్, ఆచార్య సత్యనారాయణ, ఆచార్య ఎర్రగడ్డ స్వామి, ఆచార్య వీరన్న, ఆచార్య సారంగపాణి పాల్గొన్నారు.

## కేయూ మహిళల పురుషుల జూడో జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 18 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల పురుషుల జూడో జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మొహాలీలోని చండీగర్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య తెలిపారు.

# వీరాపూర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా గద్దల శ్రీనివాస్ ఎన్నిక..**

**-సామాజిక సేవే లక్ష్యంగా అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం...**

కాటారం, మార్చి 18, ప్రభాతవార్త



మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. బుధవారం గ్రామ యువకులు, సంఘం సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ప్రకటించారు. అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గద్దల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే సంఘం గౌరవ అధ్యక్షులుగా గద్దల సమ్మయ్యను, ఉపాధ్యక్షులుగా గద్దల సారయ్య మరియు గద్దల మల్లేష్‌లను నియమించారు. సంఘం ప్రధాన కార్యదర్శిగా మంథన రాజశేఖర్, కోశాధికారిగా గద్దల చందు బాధ్యతలు స్వీకరించారు. ఈ కమిటీలో సభ్యులుగా గద్దల మూర్తి, లింగయ్య, సతీష్, రాజు, నరేష్, ప్రశాంత్, రాజబాబు, అంకయ్య, చిన్న రాజు, సంజీవ్, రాజయ్యా, రవీందర్, రమేష్, శ్రీకాంత్, శ్రీధర్, నాగరాజు, హరీష్, శ్రావణ్, శంకర్ తదితరులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గద్దల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా గ్రామంలో యువతను ఐక్యం చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని పేర్కొన్నారు. గ్రామంలోని దళిత సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి, విద్యార్థుల ఉన్నతికి తమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని కమిటీ సభ్యులు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని గ్రామ ప్రజలు మరియు యువకులు అభినందించారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా ప్రీ-స్కూల్ కిట్ల పంపిణీ

**-గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం**

కాటారం, మార్చి 18, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం-4 అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం ఐసీడీసీఎస్ ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రీ-స్కూల్ కిట్ల పంపిణీ , గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాల కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. సీడీపీఓ ఆర్.రాధిక ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ బండం శోభారాణి-రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ చేతుల మీదుగా అంగన్‌వాడీ పిల్లల విద్యా వికాసానికి ఉపయోగపడే ప్రీస్కూల్ కిట్లను ప్రదర్శించి, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వీణ తల్లీబిడ్డల ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపే తల్లి పాలు పట్టించాలని వివరించారు. తల్లి పాల ప్రాముఖ్యతను వివరిస్తూ, బిడ్డ ఆరోగ్యానికి అవి రక్షణ కవచంలా పనిచేస్తాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ములుకళ్ళ నాగేష్, వార్డు మెంబర్ సరోజన, అంగన్‌వాడీ టీచర్ పి.సునీత, ఆయా పద్మ, కిశోర బాలికలు, గర్భిణులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్య గ్రీన్ వుడ్ పాఠశాలతోనే సాధ్యం

**-నవోదయకు ఎంపికైన గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు...**

**-విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి**

మహదేవపూర్, మార్చి 18, ప్రభాతవార్త



మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన గ్రీన్ వుడ్ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు విద్యార్థులు చిలుముల చైత్ర, చల్ల అభిక్, అజ్మీర మాన్వితలు మంగళవారం ప్రకటించిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరచి నవోదయ పాఠశాలకు ఎంపిక అయ్యారని పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రమశిక్షణతో కూడిన ప్రత్యేక శిక్షణ, విద్యార్థుల యొక్క కఠోర శ్రమ వలన ఈ విజయం సాధ్యమైందని విద్యార్థులను కొనియాడారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను అందించే నవోదయ సంస్థలకు ముగ్గురు విద్యార్థులు గ్రీన్ వుడ్ పాఠశాల నుండి ఎంపిక కావడం పాఠశాలకు, తల్లిదండ్రులకు ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా నవోదయకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ జన్ను రవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు

**-రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు**

మహదేవపూర్, మార్చి 18, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు స్వర్గీయ చంద్రుపట్ల రాంరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వర్గీయ చంద్రుపట్ల రాంరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మహదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ..చంద్రుపట్ల రాంరెడ్డి ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో జన్మించారని, వారు ఖమ్మంపల్లి సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి ఎంపిపిగా, మంథని శాసన సభ్యులుగా ఎదిగారని వారు తెలిపారు. రాంరెడ్డి ఈరోజు భౌతికంగా మా నుండి దూరమైనా, ప్రజల గుండెల్లో చిరకాలం కొలువై ఉంటారని, వారు రైతు పక్షపాతి అని, నిరంతరం రైతుల కోసం శ్రమించేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ ప్రభుత్వ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ విద్యావతి, ఉపాధ్యక్షులు అన్కారి రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి బల్ల శ్రవణ్ కుమార్, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, జనసేన నాయకులు కాల్వ రాజశేఖర్, యువ నాయకులు వెంకటేష్, సంపత్, రాజు, రాకేష్, హరీష్, చంటి, పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో ఎంపికైన రైసింగ్‌సన్ విద్యార్థులు

చిన్నగూడూరు,మార్చి18,ప్రభాతవార్త:



ఆరవ తరగతిలో ప్రవేశం కోసం నవోదయ 2026- 27 ప్రవేశ పరీక్షలో చిన్నగూడూరు మండలకేంద్రంలోని రైసింగ్‌సన్ పాఠశాల విద్యార్థులు నీలం యశ్వంత్, ధరావత్ శతాక్షి ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం జర్పుల కాలునాయక్, అఫ్జల్, ప్రిన్సిపల్ సంతోష్, అబ్రహం, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఉద్యాన పంటల పథకాలపై అవగాహన

మహదేవపూర్, మార్చి 18, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ముద్దులపల్లి గ్రామంలో ఉద్యాన పంటలు మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ ఎల్లుల సరిత హాజరై, రైతులతో కలిసి పాల్గొన్నారు. మహాదేవపూర్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి వై.మణి మాట్లాడుతూ..మహాదేవ్‌పూర్ డివిజన్ పరిధిలో మల్హర్‌రావు, మహాముత్తారం, కాటారం, మహాదేవపూర్, పలిమెల మండలాల్లో సుమారు 250 ఎకరాల్లో కూరగాయల సాగు జరుగుతోందన్నారు. కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'రాష్ట్ర ఉద్యానవన ప్రణాళిక' కింద రైతులకు 50% సబ్సిడీ అందిస్తోందని వివరించారు. ఈ పథకం ద్వారా ఒక్క హెక్టారుకు రూ. 24,000 వరకు సబ్సిడీ లభిస్తుందని, ఇది రైతుల ఆదాయాన్ని పెంచుతుందని చెప్పారు. అంతేకాకుండా, 'ఉద్యానవన సమగ్ర అభివృద్ధి పథకం' కింద పండ్లు, కూరగాయల సాగు, తేనెటీగల పెంపకం, ఉద్యాన యాంత్రీకరణ వంటి కీలక అంశాలపై వివరణాత్మక అవగాహన కల్పించారు. ఆయిల్ పంటల సాగు విధానాలు, ప్రయోజనాలు గురించి కూడా రైతులకు సమాచారం అందించారు. ఈ పథకాలు రైతులకు ఆర్థిక లాభాలు చేకూర్చుతాయని, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడతాయని అధికారి స్పష్టం చేశారు. కార్యక్రమం ముగింపున రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు దేవిక, శ్రావణి, శ్రీజ, మనక్క, హెచ్ఈఓ రామ్‌దాస్, రైతులు పాల్గొన్నారు.

# కొండలమ్మ తల్లిని దర్శించుకున్న డిఎస్పి

గార్ల,మార్చి18,ప్రభాతవార్త:



గార్ల మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలో కొలుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలసిన కొండలమ్మ తల్లి అమ్మవారిని బుధవారం జిల్లా డిఎస్పి తిరుపతిరావు దర్శించుకున్నారు. గార్ల,బయ్యారం సీఐ రవీందర్, గార్ల ఎస్సై సాయికుమార్‌లతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర మల్లేష్ గౌడ్ కమిటీ సభ్యులతో కలిసి డిఎస్పిని సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

# రెండవ రోజు ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

మహబూబాబాద్ టౌన్,మార్చి18,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలో రెండవ రోజు పదొవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వి.రాజేశ్వర్ తెలిపారు. జిల్లాలో 8151 మంది విద్యార్థులు అలాట్‌మెంట్ కాగా 8146మంది విద్యార్థులు హాజరై ఆరుగురు గైర్హాజరైయ్యారన్నారు. పరీక్షా కేంద్రాలను చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ మూడు టీమ్‌లు 12 సెంటర్లను తనిఖీ చేశారన్నారు. తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని డిఈవో సూచించారు.